# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
గురువారం
26-09-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 276
పేజీలు : 8

Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam | Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa




## కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధికి బ్రేక్!

హరియాణా ప్రజలారా జాగ్రత్త..

ఆ పార్టీని పొరపాటున కూడా అధికారంలోకి రానివ్వొద్దు

నేతల కుమ్ములాటతో రాష్ట్రం విధ్వంసం

కర్ణాటక, హిమాచల్, తెలంగాణల్లో ముఖ్యమంత్రి, మంత్రుల కుమ్ములాట

అస్థిరతకు ఆ పార్టీ మారుపేరు

కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయింది

మా గ్రాఫ్ పెరుగుతోంది

హరియాణా ఎన్నికల ప్రచారంలో మోదీ

7



## రాష్ట్ర హోదాను మేం పునరుద్ధరిస్తాం

జమ్ముకశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణకు.. పార్లమెంటులో పోరాడతాం

రాహుల్ గాంధీ

7

# బాధ్యతగా ఉద్యోగాల భర్తీ



అందుకే కార్యచరణ చేపట్టాం

అన్ని శాఖల్లో నియామకాలు చేపనున్నాం

త్వరలో మరో 35 వేల కొలువులకు నోటిఫికేషన్

నిరుద్యోగులను విస్మరించిన బీఆర్ఎస్ సర్కార్

ప్రమాణాలు లేని కాలేజీల మూసివేతకు వెనకాడం

స్కిల్ లేకుండా డిగ్రీ పట్టాలతో రోడ్డెక్కుతున్న విద్యార్థులు

నాణ్యమైన విద్యను అందించడంలో కాలేజీలు విఫలం

గంజాయికి బానిసలుగా..పెడ్లర్స్‌గా మారుతున్న యువత

ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రభుత్వం కృషి

వచ్చే ఏడాది నుంచి డిగ్రీ, ఇంజనీరింగ్‌లో ఇంటర్న్‌షిప్..

బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్



వివరాలు 2లో..

# ఎదురులేని భారత్



ప్రపంచ పురోగతికి మనమే చుక్కాని

యువత భాగస్వామ్యానికి ఆహ్వానం

ఇండియాతో తయారీ రంగానికి గొప్ప ఊతం

మేక్ ఇన్ ఇండియా పదో వార్షికోత్సవంపై బ్లాగ్‌లో ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, మే 25 :** పదేళ్ల కిందట ప్రారంభించిన మేక్ ఇన్ ఇండియాతో తయారీ రంగానికి గొప్ప ఊతం లభించిందని, దేశం కన్న కల శక్తిమంతమైన ఉద్యమంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ ముందడుగు ద్వారా భారత్ అన్‌స్టాపబుల్‌గా అవతరించిందని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా పదో వార్షికోత్సవం సందర్భంగా బుధవారం లింక్డ్‌ఇన్‌లో పోస్టు చేసిన బ్లాగ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రక్రియలో పాలుపంచుకున్న వారంతా ఘన విజయాలను సాధించారని పేర్కొన్నారు. తమ అలుపెరుగని ప్రయత్నాలతో వారు అగ్రగాములుగా, విజనరీలుగా, సృష్టికర్తలుగా అవతరించారని వివరించారు. ఫలితంగా మిగతా 7లో...

# బిల్లుల కోసం అప్పులా..?

కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఆదాయం ఎలా?

నిర్వహణకు నిధులెక్కడి నుంచి వస్తాయి?

రుణాలు తీసుకోవాలని ఆదేశించిందెవరు?

తిరిగి రుణాల చెల్లింపు ఎలా చేస్తారు?

కాళేశ్వరం కార్పొరేషన్ అధికారులపై పీసీ ఘోష్ కమిషన్ ప్రశ్నల వర్షం



**హైదరాబాద్, సెప్టెంబరు 25 (మనం న్యూస్):** 'కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్ను.. కేవలం రుణాలు తీసుకొని కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడానికే ఏర్పాటు చేశారా? కార్పొరేషన్‌కు ఆస్తులున్నాయా? ఆదాయం ఏమైనా ఉందా? దీని నిర్వహణకు నిధులెక్కడివి? కాగ్ నివేదిక ఆమోదయోగ్యమైనదేనా?'' అంటూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్తో ముడిపడిన అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించింది. బుధవారం కాళేశ్వరం ప్రాజెక్టులోని ఆర్థిక అంశాలపై ముగ్గురు అధికారులను కమిషన్ విచారించింది. కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్ నుంచి రుణాలు తీసుకోవాలని ఆదేశించిందెవరు? అని కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ (సీఏవో)గా పనిచేసిన కొమ్రరాజు వెంకట అప్పారావును కమిషన్ ప్రశ్నించగా.. తాను విధుల్లో చేరిన సమయంలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న రజత్‌కుమార్ ఆదేశాలతో కార్పొరేషన్ రుణాలు తీసుకుందని చెప్పారు. ప్రభుత్వం పూచీకత్తు ఇస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్ పాలకమండలి సమావేశంలో చర్చించి, ఎండీ అనుమతితో రుణాలు తీసుకున్నామని వివరించారు. రుణాల సమీకరణలో తన పాత్రేమీ లేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో పూర్తయిన పనులను కార్పొరేషన్ ఆస్తులుగా పరిగణిస్తామని, కార్పొరేషన్‌కు స్వతహాగా ఎలాంటి మిగతా 2లో...

## తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కండి

'మైనెక్స్-24'లో అమెరికన్ కంపెనీలకు డిప్యూటీ సీఎం భట్టి పిలుపు



**హైదరాబాద్, సెప్టెంబరు 25(మనం న్యూస్):** తెలంగాణ పారిశ్రామికాభివృద్ధిలో, ఫోర్త్ సిటీ నిర్మాణంలో భాగస్వాములు కావాలంటూ అమెరికాలోని పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికాలోని లాస్‌వేగ్సాలో మంగళవారం ప్రారంభమైన అంతర్జాతీయ 'మైనెక్స్-2024'(మైన్ ఎక్స్‌పో)లో పలు అమెరికన్ కంపెనీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమల స్థాపన, పెట్టుబడులు, వ్యాపారాలకు హైదరాబాద్ అత్యంత అనువైన ప్రాంతమని, రాష్ట్ర ఆర్థిక ప్రగతిలో కీలకపాత్ర పోషిస్తోందని వారికి మిగతా 2లో...

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు..

దసరా నాటికి పథకం అమలుకు కమిటీలు

విధివిధానాలు రూపొందించండి

రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయండి

హౌసింగ్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్



**హైదరాబాద్, సెప్టెంబరు 25 (మనం న్యూస్):** అర్హులైన వారికే ఇందిరమ్మ ఇల్లు దక్కాలని, పథకం అమలుకు వీలుగా.. దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటుచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గ్రామం, వార్డు, మండలం, పట్టణం, నియోజకవర్గం, జిల్లా స్థాయి వరకూ కమిటీలను ఏర్పాటుచేసేందుకు విధివిధానాలను రూపొందించాలని అధికారులకు సూచించారు. బుధవారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస యోజన (పీఎంఏవై)పథకం నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలను మంజూరు చేయించుకుంటుంటే.. తెలంగాణ మాత్రం ఈ విషయంలో వెనుకబడి ఉందన్నారు. ఈ దఫా పీఎంఏవై నుంచి రాష్ట్రానికి గరిష్ట సంఖ్యలో ఇళ్లను సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లకు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారాన్ని వెంటనే ఇవ్వడంతో పాటు, ఇందిరమ్మ ఇళ్ల డేటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. పీఎంఏవై నుంచి రాష్ట్రానికి రావాల్సిన బకాయిలను కూడా రాబట్టాలని సూచించారు. అయితే.. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తే ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే అవకాశం ఉంటుందని అధికారులు సీఎంకు తెలిపారు. దీనికి రేవంత్.. అవసరమైతే ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు చేపట్టాలన్నారు. నిర్మాణం పూర్తయి, నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహాల్లోని బ్లాక్లు, ఇళ్లను కూడా వేలం వేయాలని అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వాటిని వృథాగా ఉంచడం సరికాదని, వెంటనే మిగతా 2లో...

# ఆపరేషన్ మూసీ

ముందుగా షెడ్లు, గోదాములు కూల్చివేత..

మూసీనది అభివృద్ధి ప్రాజెక్టులో కీలక ముందడుగు

అత్తాపూర్ వద్ద మూసీ నదిలో నిర్మాణాల పరిశీలన

ప్రత్యేక కార్యాచరణను రూపొందించిన ప్రభుత్వం

మూసీ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ వెల్లడి

2



## 'మూసీ' పేరుతో వేల కోట్ల స్కాం

టెండర్లను పాకిస్తాన్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం

రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా

శుద్ధి ప్లాంట్లను నిర్లక్ష్యం చేయడంలో ఆంతర్యం

ఫతేనగర్ మురుగుశుద్ధి ప్లాంట్‌ను సందర్శించిన కేటీఆర్

వివరాలు 2లో

# మాపై కేసులు ఎత్తేయండి

గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడినందుకు కేసులు

ఇంకా కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం

మంత్రి దామోదరకు కార్యకర్తల వినతి

గాంధీభవన్‌లో 'మంత్రితో ముఖాముఖి'

285 దరఖాస్తులు తీసుకున్న మంత్రి

30విజ్ఞప్తులకు అప్పటికప్పుడే పరిష్కారం

నిరంతరం కొనసాగిస్తాం: మహేశ్‌గౌడ్



**హైదరాబాద్, సెప్టెంబరు 25 (మనం న్యూస్):** ''పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశాం. ప్రతిగా ఆ ప్రభుత్వం మాపై కేసులు పెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పది నెలలు గడిచినా.. ఇంకా పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నాం. బీఆర్ఎస్ హయాంలో మాపై పెట్టిన కేసులను ఎత్తివేయండి' అంటూ పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నేతలు మంత్రి దామోదర రాజనర్సింహకు విన్నవించుకున్నారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ నిర్వాసితుల కోసం ధర్నాలు, పోరాటాలు చేసిన తాము ఇప్పటికీ ఆ కేసులను ఎదుర్కొంటున్నామని గజ్వేల్‌కు చెందినవారు మంత్రి దృష్టికి తెచ్చారు. గాంధీభవన్‌లో బుధవారం ప్రారంభమైన 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి ఈ మేరకు మొర పెట్టుకున్నారు. కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం వారానికి రెండు రోజుల చొప్పున మంత్రులతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి తొలిరోజు పెద్దసంఖ్యలో నేతలు, కార్యకర్తలు వచ్చారు. వారి నుంచి ఉదయం 11.30 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు మంత్రి విజ్ఞాపనలు మిగతా 2లో...

## కులగణనకు 4 రోజుల్లో మార్గదర్శకాలు..



బీసీ రిజర్వేషన్లు 42%కు పెంచుతాం

గణన తర్వాతే స్థానిక ఎన్నికలు

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 25 (మనం న్యూస్):** రాష్ట్రంలో కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామనీ, కుల గణన కోసం అవసరమైన విధివిధానాలను నాలుగు రోజుల్లో విడుదల చేస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. సీఎం రేవంత్ ఇందుకు సుముఖత వ్యక్తం చేశారని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని అన్నారు. బుధవారం బేగంపేటలోని ఓ హోటల్లో జరిగిన బీసీ సంక్షేమ మిగతా 2లో...

## అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు..

మొదటి పేజీతరువాయి...

వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ పథకంలో లబ్ధిదారులు ఎంపిక పూర్తయినా, వాటిని లబ్ధిదారులకు ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించిన సీఎం.. అర్హులైన వారికి ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. నిరుపయోగంగా ఉన్న 'డబుల్' ఇళ్ల బ్లాక్లకు మౌలిక వసతులు కల్పించి, వాటిని అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని ఆదేశించారు.

## తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కండి

మొదటి పేజీతరువాయి...

వివరించారు. అమెరికా ప్రభుత్వ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న గ్లోబల్ మార్కెట్స్ సంస్థ సహాయ కార్యదర్శి అరుణ్ వెంకటరామన్ మాట్లాడుతూ.. ఇప్పటికే అమెరికాకు చెందిన పలు సంస్థలు హైదరాబాద్లో విజయవంతంగా వ్యాపారాలు నిర్వహించుకుంటున్నాయని, ఈ ఒరవడిని కొనసాగిస్తూ మరిన్ని సంస్థలు ముందుకు రావచ్చని పేర్కొన్నారు. నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఈ అంతర్జాతీయ 'మైనెక్స్-2024'లో ప్రపంచంలోని సుమారు 1,900 యంత్రఉత్పత్తి సంస్థలు స్టాళ్లను ఏర్పాటు చేశాయి. 121 దేశాల నుంచి 44వేల మంది ప్రతినిధులు అందులో పాల్గొంటున్నారు.

## కులగణనకు 4 రోజుల్లో మార్గదర్శకాలు..

మొదటి పేజీతరువాయి...

సంఘం సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధివిధానాలు విడుదలైన వారం, పది రోజుల్లో కుల గణన ప్రక్రియను ప్రారంభిస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతామని చెప్పామని, దీన్ని ఖచ్చితంగా అమలు చేస్తామనీ, బీసీల్లో ఎలాంటి అనుమానం అక్కర్లేదన్నారు. అధికారంలో ఉన్న పదేళ్లు బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ ఇపుడు కుల గణన గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వారు అధికారంలో ఉన్న సమయంలో ఈ పని ఎందుకు చేయలేదని మహేశ్ గౌడ్ నిలదీశారు. దేశవ్యాప్తంగా కుల గణన చేసే అవకాశం ఉన్న బీజేపీ ఆ మాట మాట్లాడకుండా, రాష్ట్రంలో మాత్రం కుల గణన చేయాలని అడగడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ ప్రధానిగా మోదీ బీసీలకు ఒరగబెట్టిందేమీ లేదని, బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే సామాజిక రిజర్వేషన్లపై ఉన్న యాభై శాతం పరిమితిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లలో మార్పులు చేసుకునే అధికారం రాష్ట్రాలకు కల్పించాలన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల గణనను తక్షణం నిర్వహించి కాంగ్రెస్ బీసీల ఆదరణ పొందాలని, లేకుంటే అభాసుపాలయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన చేపట్టాలని తాము ఆరు నెలలుగా ఉద్యమం చేపట్టామని, హైకోర్టులో కేసు కూడా వేశామని తెలిపారు. చివరకు కులగణన మార్చ్కు పూనుకొని హైదరాబాద్లో భారీ ర్యాలీ నిర్వహించాలని అనుకున్నామనీ, కాంగ్రెస్తో జరిగిన చర్చల మేరకు దాన్ని వాయిదా వేయాలని నిర్ణయించామన్నారు. మాట ప్రకారం ప్రక్రియ ప్రారంభించపోతే ఆందోళన కొనసాగిస్తామని అన్నారు. సమావేశంలో బీసీ సంఘాల నేతలు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, కుందారం గణేష్ చారి, బాలగాని బాలరాజు గౌడ్, బైరి రవి కృష్ణ, ప్రొఫెసర్ బాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా ఉద్యోగాల భర్తీ

**హైదరాబాద్, సెప్టెంబరు 25 (మనం న్యూస్):** వచ్చే రెండు నెలల్లో మరో 35వేల ఉద్యోగ నియామకాల దిశగా.. ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రపంచానికి నైపుణ్యమున్న యువతను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ఆయన వెల్లడించారు. గత పదేళ్లలో రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో రాష్ట్రంలో కొంత మంది యువత గంజాయి, డ్రగ్స్కు బానిసలయ్యారని.. ఇటీవల పట్టుబడిన డ్రగ్ పెడ్లర్లలో ఇంజనీరింగ్ విద్యార్థులు ఉండటం ఆందోళన కలిగించిందని ఆవేదన వెలిబుచ్చారు. వ్యసనాల నుంచి యువతను బయటపడేయాలంటే ఉపాధి కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. హైదరాబాద్ను ఎడ్యుకేషన్ హబ్గా మార్చడంతో పాటు నైపుణ్యాల అభివృద్ధికి చిరునామాగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. బుధవారం ఇక్కడి జవహర్లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్) స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రారంభించారు. బీఎఫ్ఎస్ఐ వెబ్సైట్ను, కోర్సులతో కూడిన బ్రోచర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత పదేళ్లలో నిరుద్యోగం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. టీఎస్పీఎస్సీ వెబ్సైట్లోనే 30 లక్షల మంది నిరుద్యోగులు తమ వివరాలను నమోదు చేసుకున్నారని, రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగులు వీధిన పడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య తీవ్రతను తమ ప్రభుత్వం గుర్తించి.. ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని గుర్తుచేశారు. డీఎస్సీ, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, తదితర ఉద్యోగాలన్నీ కలిపి మరో 35వేల ఖాళీల భర్తీ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోందని.. ఇందుకు సంబంధించిన అన్ని చర్యలనూ ప్రభుత్వం తీసుకుంటోందని వివరించారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలున్న యువతను తీర్చిదిద్ది, వారి ఉపాధికి భద్రత కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే బీఎఫ్ఎస్ఐ ప్రతినిధులతో చర్చలు జరిపామని, వారు ఇచ్చిన ప్రతిపాదనలతో ఈ వినూత్న కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడు డిగ్రీలో చేరిన పదివేల మంది డిగ్రీ విద్యార్థులూ పట్టా పొందే నాటికి.. తగిన నైపుణ్యాలను నేర్చుకునేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని.. 38 కాలేజీల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీస్, ఇన్సూరెన్స్ రంగంలో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. ఇందుకు అవసరమైన నిధులను ఇచ్చేందుకు ముందుకు వచ్చిన ఎక్విప్ సంస్థ, ఈ కోర్సు సిలబస్ను రూపొందించిన బీఆర్ఎస్ఎఫ్ ప్రతినిధులను సీఎం అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఏటా మూడు లక్షల మంది విద్యార్థు



లు డిగ్రీ పట్టాలు పొంది కాలేజీల నుంచి బయటకు వస్తున్నా.. పరిశ్రమల అవసరాలకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో ఉద్యోగాలు పొందలేకపోతున్నారని సీఎం ఆందోళన వెలిబుచ్చారు. అదే సమయంలో అటు పరిశ్రమలు కూడా తగిన సాంకేతిక నైపుణ్యమున్న ఉద్యోగులు దొరక్క ఇబ్బంది పడుతున్నాయని.. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని చెప్పారు. అందులో భాగంగానే.. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి ఇంటర్న్షిప్ ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని ఇంజనీరింగ్ కళాశాల్లో విద్యార్థులకు ఉద్యోగ నైపుణ్యాలను నేర్పడం లేదని, వసతులు ఉండటం లేదని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కళాశాలలు ఇలాగే కొనసాగితే వాటి గుర్తింపును రద్దు చేస్తామని హెచ్చరించారు. టాటా టెక్నాలజీస్ సహకారంతో ఐటీఐలను నవీకరించి 'అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు'గా మారుస్తున్నామని చెప్పిన సీఎం.. ఇప్పటికే మల్లేపల్లి ఐటీఐలో దీనికి సంబంధించి పైలెట్ ప్రాజెక్టు అమలు చేసినట్లు వివరించారు. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని అన్ని ఐటీఐలనూ ఏటీసీలుగా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసి తెలంగాణను దేశానికే రోల్మోడల్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో చదివి, ప్రపంచంలోనే అతి పెద్ద సంస్థల చీఫ్లుగా ఎదిగిన సత్య నాదేళ్ల, అజీమ్ ప్రేమ్జీ, శంతను నారాయణ, అజయ్బంగా (ప్రపంచ బ్యాంకు చైర్మన్) తదితర ప్రముఖులతో డిసెంబర్లో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు.

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రానున్న కొద్ది సంవత్సరాల్లో బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్స్యూరెన్స్ రంగాల్లో ఐదు లక్షల మంది దాకా.. శిక్షణ పొందిన అభ్యర్థుల అవసరం ఉంటుందని చెప్పారు. ఆయా ఖాళీల భర్తీకి నైపుణ్యం కలిగిన వారిని తయారు చేయగలిగితే రాష్ట్రంలో భారీగా ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. కాగా.. ఎక్విప్ సంస్థ ప్రతినిధులు రూ.2.5కోట్ల చెక్కును రేవంత్రెడ్డికి అందజేశారు. విద్యార్థుల డేటాతో రూపొందించిన ఎక్విప్ స్కిల్ పోర్టల్ను సీఎం ఆవిష్కరించారు.

# బ్యాంకర్లూ బాధ్యులే?



**కూల్చివేతల నేపథ్యంలో హైడ్రా యోచన**
**సాంకేతిక, న్యాయపరమైన అంశాలు పట్టించుకోకుండా రుణాలు**
**త్వరలో బ్యాంకర్లతో రంగనాథ్ భేటీ**
**బాధితులకు న్యాయం చేసేలా చర్యలు?**

**హైదరాబాద్, సెప్టెంబరు 25 (మనం న్యూస్):** ప్రభుత్వ భూములు, పార్కు స్థలాలు, చెరువుల పరిరక్షణకు హైడ్రా బహుముఖ వ్యూహం అమలు చేస్తోంది. స్థలాల యాజమాన్యపు హక్కులు, అనుమతులు, ఇతరత్రా విషయాలకు సంబంధించి సాంకేతిక, న్యాయపరమైన అంశాలను పట్టించుకోకుండా రుణాలు ఇచ్చినందుకు బ్యాంకర్లనూ బాధ్యులను చేయాలని హైడ్రా భావిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా రుణాలు మంజూరు చేసిన, అందుకు సహకరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అంశాన్నీ పరిశీలిస్తున్నారు. అదే సమయంలో రుణాల చెల్లింపులో బాధితులకు ఉపశమనం కలిగించే విషయంపైనా దృష్టి సారించనున్నారు. ఇందులో భాగంగా త్వరలో రుణాలు మంజూరు చేసిన సంస్థల ప్రతినిధులతో కమిషనర్ రంగాథ్ సమావేశం కానున్నారు. ఆయా అంశాలపై ప్రభుత్వంలోని ఉన్నతాధికారులతో చర్చించడంతోపాటు.. న్యాయపరమైన సలహాలు తీసుకున్న తర్వాత ముందుకు సాగాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఇళ్లు, ఫ్లాట్ల నిర్మాణాలకు సంబంధించి రుణాలు ఇచ్చే సమయంలో బ్యాంకర్లు అన్ని అంశాలను పరిశీలించాలి. స్థలం యాజమాన్యపు హక్కులు, సంబంధిత సంస్థల నుంచి అనుమతులున్నాయా? అవి అన్నీ సక్రమంగా ఉన్నాయా? లేవా? అన్నది చూడాలి. ఇందుకోసం క్షేత్రస్థాయి బృందాలు.. న్యాయపరమైన అభిప్రాయం తీసుకునేందుకు బ్యాంకులకు లీగల్ టీమ్లు ఉంటాయి. అమీన్పూర్లో ఇటీవల జరిగిన కూల్చివేతలకు సంబంధించి గత జూలైలోనే అనుమతులను మునిసిపాలిటీ రద్దు చేసింది. అయినా.. రియల్ వ్యాపారులతో కుమ్మక్కైన పలు రుణ సంస్థల ప్రతినిధులు అన్నీ సక్రమంగా ఉన్నట్లు నివేదిక పంపి లోన్ మంజూరుకు సిఫారసు చేసినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. లోన్ వస్తుందన్న ఉద్దేశంతో పౌరులు విల్లాలు కొనుగోలు చేశారు. పార్కు స్థలంలో అనుమతులిచ్చి రద్దు చేసిన మునిసిపల్ అధికారులు మొదట తప్పు చేస్తే.. రియల్ వ్యాపారులతో కుమ్మక్కై రుణ సంస్థల ప్రతినిధులూ అంతే పొరపాటు చేశారని హైడ్రా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ క్రమంలోనే బ్యాంకర్లనూ బాధ్యులను చేసే విషయాన్ని పరిశీలిస్తున్నారు. రుణం మంజూరు చేసిన సంస్థలు మార్టేజ్ చేసుకున్న నిర్మాణాలు నేలమట్టమయ్యాయి. స్థలాలు సర్కారువని తేలిన నేపథ్యంలో ఏ ఆధారంతో బ్యాంకర్లు రుణం వసూలు చేస్తారనే విషయంపైనా నిపుణులతో హైడ్రా అధికారులు చర్చిస్తున్నారు. బాధితులు రుణం చెల్లించకుండా ఉండే అవకాశముందా? అన్న దానిపై న్యాయ సలహాలు తీసుకోనున్నట్లు తెలిసింది.

# ఆపరేషన్ మూసీ

**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టుకు కీలక ముందడుగు పడింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ వద్ద మూసీ నదిలో నిర్మాణాలను ఆర్డీవో వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. నాలుగు బృందాలుగా ఏర్పడిన అధికారులు మూసీ నదిపై ఉన్న అక్రమ నిర్మాణాలను పరిశీలించారు. నివాసాలు, దుకాణాల అనుమతుల వివరాలు సేకరిస్తున్నారు. పనులను ప్రారంభించేందుకు అవసరమైన భూసేకరణ, నిర్వాసితులకు రెండు పడక గదుల ఇళ్లు ఇచ్చేందుకు సర్కారు సిద్ధమైంది. నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఉన్న 16 వేల ఇళ్లను మూసీ నిర్వాసితులకు ఇచ్చేలా మంగళవారం ప్రభుత్వం జీవో జారీ చేసింది. కొన్ని నెలలుగా 3 జిల్లాల పరిధిలోని మూసీ నదిపై సర్వే జరిగింది. రెవెన్యూ అధికారులు నదిగర్భంలో, బఫర్జోన్లో 10,200 నిర్మాణాలను గుర్తించారు. వాటిలో ఎవరెవరు ఉన్నారో గుర్తించేందుకు బుధవారం నుంచి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. ఇదిలావుంటే మూసీ ఆక్రమణలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలను తొలగించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందించినట్లు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ దాన కిషోర్ తెలిపారు. ఇదే విషయమైన బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. మూసీ సుందరీకరణలో భాగంగా మూసీలో ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన దాదాపు 1,600 నిర్మాణాలను సర్వే ద్వారా గుర్తించినట్లు తెలిపారు. ఈ నిర్మాణాలను తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. అయితే, ఇందుకోసం మూసీ





రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఒక కార్యాచరణను రూపొందించినట్లు దాన కిషోర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్క నిర్వాసితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేసి పునరావాసం కల్పిస్తామని ప్రకటించారు. దాదాపు 15 వేల డబుల్ బెడ్ రూం ఇళ్లను మూసీ రివర్ బెడ్, బఫర్ జోన్లో నివసిస్తున్న కుటుంబాల పునరావా సానికై రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని దాన కిషోర్ తెలిపారు. రివర్ బెడ్లో ఉన్న నిర్మాణాలకు సంబంధించి పునరావాస కార్యాచరణకై సంబంధిత జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు రూపొందించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. డబుల్ బెడ్రూం ఇళ్లను కేటాయించి పునరావసం కల్పించిన తర్వాతనే ఈ నిర్మాణాల తొలగింపు కార్యక్రమం ప్రారంభమవుతోందన్నారు. ఫర్ జోన్కు సంబంధించి భూసేకరణ, పునరావాస చట్టం ప్రకారం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని దాన కిషోర్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి వచ్చిన తరువాత చట్ట ప్రకారం నష్ట పరిహారం ఇస్తామన్నారు. ఆ తరువాత మాత్రమే భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని దాన కిషోర్ తెలిపారు. మూసీ పరిధిలోని నిర్వాసితులు అనవసరమైన అపోహలకు లోను కావొద్దని, అర్హులందరికీ పునరావాసం కల్పించడం జరుగుతుందన్నారు.

# 'మూసీ' పేరుతో వేల కోట్ల స్కాం

**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం జరుగుతోందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. దీని టెండర్లను పాకిస్థాన్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీరు మూసీ నదిలోకి వెళ్తోంది. 94 శాతం స్వచ్ఛమైన నీరు వెళ్తున్నప్పుడు మళ్లీ శుద్ధి ఎందుకని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. తమ హయాంలో హైదరాబాద్ను మురికి నీటి రహిత నగరంగా మార్చాలనే గొప్ప లక్ష్యంతో మురుగు శుద్ధి కేంద్రంలను ప్రారంభించామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఫతేనగర్ మురుగు శుద్ధి కేంద్రంను ఆ పార్టీ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. వీటి నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తోందని విమర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. తమ హయాంలో మొత్తం 31 ఎస్టీపీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.3,866 కోట్లతో మురుగునీటి శుద్ధి కార్యక్రమం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మూసీ సుందరీకరణ అంటోందని ఎద్దేవా చేశారు. దీని కోసమే రూ.వేలు, లక్షల కోట్లు అంటే అందరికీ అనుమానం వస్తోందన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లపై రేవంత్రెడ్డి, భట్టి విక్రమార్క అనేక అబద్ధాలు చెప్పారని విమర్శించారు. ఎస్టీపీల పెండింగ్ పనులను ఈ ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో పెద్దలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం జరుగుతోందని చెప్పారు. మరోవైపు కూకట్పల్లి ఎస్టీపీని కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు పరిశీలించనున్నారు.

### హైడ్రా బుల్డోజర్లకు అడ్డంగా ఉంటా: కేటీఆర్

హైదరాబాద్లో హైడ్రా కూల్చివేతలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా భాదితులందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుందని అన్నారు. హైడ్రా బుల్డోజర్లకు అడ్డంగా తానుంటానని హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ హయంలో 40 వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టామని, హైడ్రా భాదితులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కూకట్ పల్లి నియోజక వర్గంలో ప్రభుత్వ భూములను అమ్మేందుకు రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు. ఎన్ కన్వెన్షన్ పర్మిషన్ ఇచ్చిందే కాంగ్రెస్ అని, జీహెచ్ఎంసీ, బుద్ధ భవన్ లు కూడా నాళాల పైనే ఉన్నాయని అన్నారు. మంత్రుల ఇండ్లు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో ఉన్నాయని, ముందు వీటిని కూల్చాలని డిమాండ్ చేశారు కేటీఆర్.

## మాపై కేసులు ఎత్తేయండి

మొదటి పేజీతరువాయి...

స్వీకరించారు. ప్రజలు మంత్రిని కలిసేందుకు ఇందిరాభవన్లో తగిన ఏర్పాట్లు చేశారు. మహిళలు, దివ్యాంగులు, వృద్ధులకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి విజ్ఞాపనలు స్వీకరించారు. తొలి రోజున 285కు పైగా విజ్ఞాపనలు వచ్చాయి. వీటిలో 30 మంది సమస్యలపైమంత్రి దామోదర అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించారు. ఇక దరఖాస్తులన్నింటినీ గాంధీభవన్ సిబ్బంది శాఖలవారీగా నమోదు చేశారు. వాటికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్గౌడ్ లేఖలనూ జత చేసి సదరు శాఖల మంత్రులకు పంపించనున్నారు. దరఖాస్తుల్లో ఆరోగ్య సమస్యలు, భూ వివాదాలు, బీఆర్ఎస్ హయాంలో పెట్టిన కేసులు, ఉద్యోగాలు, వైద్య సేవలు వంటివి ఉన్నాయి. జీవో 317 బాధితులు కూడా వచ్చి మంత్రి వద్ద తమ గోడు వినిపించారు.

### ప్రక్రియ కొనసాగుతుంది..

కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తనూ గౌరవిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్కుమార్గౌడ్ అన్నారు. ఇందులో భాగంగానే గాంధీభవన్లో వారానికి రెండు రోజులు మంత్రితో ముఖాముఖి కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రశాంతంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ప్రజల సమస్యలు విన్నవారే లేరని, ఇప్పుడు తాము ప్రజలకు సమయం ఇచ్చి వారి సమస్యలను తెలుసుకుంటున్నామని అన్నారు. గాంధీభవన్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం అద్భుతమైన ఆలోచన అని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు అనే తేడా లేకుండా అందరి అర్జీలు తీసుకొని పరిష్కరిస్తామన్నారు.

వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, ఈ కార్యక్రమం ద్వారా పార్టీకి, ప్రభుత్వానికి మంచి జరుగుతుందన్నారు. ఓవర్ నైట్ లో సమస్యలు పరిష్కారం అవుతాయని తాము అనుకోవట్లేదని, ఒక్కొకటిగా చేస్తూ అన్నీ పరిష్కరిస్తామన్నారు. ఇదిలా ఉండగా.. గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల కోసం ప్రజాభవన్లో ప్రవాసీ ప్రజావాణి పేరుతో ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు కానుంది. శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్ దీనిని ప్రారంభిస్తారని టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్ వినోద్కుమార్ తెలిపారు.

# బిల్లుల కోసం అప్పులా..?

మొదటి పేజీతరువాయి...

ఆదాయం లేదని పేర్కొన్నారు. 2023 నుంచి రామగుండం ఫర్టిలైజర్, ఎన్టీపీసీ నుంచి నీటి విడుదలకు సంబంధించిన నిధులు వస్తున్నాయని తెలిపారు.

### మెజర్మెంట్ చూశాకే బిల్లులు చెల్లిస్తారా?

బిల్లుల చెల్లింపులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఏమైనా పాటిస్తారా? మెజర్మెంట్లు చూశాకే బిల్లులు ఇస్తారా? అని కమిషన్ ఆరా తీయగా.. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బిల్లును సిద్ధం చేసి, పే అండ్ అకౌంట్స్(పీఏవో)కు పంపిస్తే.. ఆ బిల్లులను పీఏవో పరిశీలించి, ఐఎఫ్ఎంఎస్ ద్వారా కాళేశ్వరం కార్పొరేషన్కు పంపిస్తారని కాళేశ్వరం సీఏవో చెప్పారు. మెజర్మెంట్ను పీఏవో పరిశీలిస్తుందని, ఆ తర్వాత చెల్లింపులు జరుగుతాయని అన్నారు. కాగ్ అభ్యంతరాలపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామన్నారు. కార్పొరేషన్ నిర్వహణ ఏ విధంగా జరుగుతుంది? అని కమిషన్ ప్రశ్నించగా.. బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుంచి రుణాలు మంజూరైన వెనువెంటనే కాంట్రాక్టర్లకు చెల్లింపులు చేయకుండా ఆ నిధులను ఫిక్స్డ్ డిపాజిట్ల రూపంలో బ్యాంకుల్లో జమచేస్తామని చెప్పారు. ఆ డిపాజిట్లపై వచ్చే వడ్డీతో కార్పొరేషన్ నడుస్తుందని తెలిపారు. కాంట్రాక్టర్లు సమర్పించిన ఈఎండీ/ఏఎండీ నిధులపై వచ్చే వడ్డీని కూడా నిర్వహణకు వాడుకుంటున్నామని చెప్పారు. కార్పొరేషన్లో కొందరు డిప్యుటేషన్పై, మరికొందరు కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్నారని వివరించారు.

### ఎవరినో రక్షించే ప్రయత్నం చేయొద్దు..

విచారణలో వాస్తవాలు మాత్రమే చెప్పాలని, ఎవరినో రక్షించే ప్రయత్నాలు చేయొద్దని పీసీ ఘోష్ కమిషన్.. అధికారులకు సూచించింది. 'మిమ్మల్ని మీరే రక్షించుకోవాలి' అని చెప్పింది. నీటిపారుదలశాఖ ఈఎన్సీ(జనరల్) కార్యాలయంలోని చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ (సీఏవో) పద్మావతిని విచారిస్తూ.. బడ్జెట్ రూపకల్పనలో మీ పాత్ర ఏంటి? అని ప్రశ్నించింది. ఇందుకు ఆమె సమాధానమిస్తూ.. ఏటా జనవరి-ఫిబ్రవరి నెలల్లో ఆర్థిక శాఖ బడ్జెట్ ప్రతిపాదనలు కోరితే, సంబంధిత చీఫ్ ఇంజనీర్ల నుంచి వివరాలు సేకరించి ప్రతిపాదనలు పంపిస్తామని చెప్పారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకోవడానికే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పడింద తెలిపారు. రుణాల చెల్లింపు కోసం నిధులను ఏటా బడ్జెట్ లో కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. రుణాలకు సంబంధించిన సమావేశంలో గత ప్రభుత్వ సీఎంవో అధికారులు పాల్గొన్నారా? అని కమిషన్ ప్రశ్నించగా.. జవాబు దాటవేశారు. కాళేశ్వరం రుణాల చెల్లింపులకు బడ్జెట్లో ఆర్థిక శాఖ ఒక పద్దును సృష్టించి నిధులు విడుదల చేసిందని వివరించారు. ఈ ప్రాజెక్టుతో పడే ఆర్థిక భారమెంత? దీనికి మీ సమర్థన ఉందా? అన్న ప్రశ్నలకు, ''నాకు తెలియదు.. ఆ నిర్ణయాలతో నాకు సంబంధం లేదు'' అని పద్మావతి బదులిచ్చారు. ఆర్థిక క్రమశిక్షణ/వివేకం లేకుండా కాళేశ్వరంపై నిర్ణయం తీసుకున్నదెవరని ప్రశ్నించగా... 'ఇది చాలా విస్తారమైన అంశం.. ఆ విషయంలో నేనేమీ చెప్పలేను'' అని ఆమె వ్యాఖ్యానించారు. ఇక మీ బాధ్యతలు, విధులేంటని వర్క్స్ అకౌంట్స్ డైరెక్టర్ ఫణిభూషణ్ శర్మను కమిషన్ ప్రశ్నించగా... పనులకు సంబంధించిన బిల్లులు వస్తే... వాటిని పరిశీలించడం, చెల్లింపులకు సిఫారసు చేయడం వరకేనని ఆయన బదులిచ్చారు. కాగ్ నివేదికలో ఒకటి రెండు అంశాలే వాస్తవికంగా లేనట్లు గుర్తించానని చెప్పారు.

# త్వరగా ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులు పూర్తి

**రానున్న నాలుగేళ్లలో 12 లక్షల ఎకరాలకు నీరు**
**పాలమూరు ప్రాజెక్టులను పరిశీలించిన మంత్రులు**

**మహబూబ్నగర్, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** 'పాలమూరురంగారెడ్డి' తమకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు జిల్లాలో ఉన్న అన్ని ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేస్తామన్నారు.ఈ శాసనసభ కాలంలోనే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని ఉత్తమ్కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మిగిలిన నెట్టెంపాడు, కల్వకుర్తి, భీమ తదితర ఎత్తిపోతలు, ప్రాజెక్టుల పనులను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పర్యటించారు. కిష్టారంలోని ఉదండాపూర్ జలాశయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఎకరాకు కూడా నీరివ్వలేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను కూడా భారాస ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.45 కోట్లు విడుదల చేశామన్నారు. అనంతరం గట్టు ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను మంత్రులు పరిశీలించారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. గట్టు, నెట్టెంపాడు, బీమా, కోయిల్ సాగర్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేస్తామని, గత ప్రభుత్వం పాలమూరు, రంగారెడ్డికి నీటి కేటాయింపులు చేయలేదని మండిపడ్డారు. పాలమూరురంగారెడ్డికి రూ. 27500 కోట్లు కేటాయించామని ఉత్తమ్ పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి, నీటిపారుదల, ఆర్థిక శాఖల అధికారులతో కలిసి బుధవారం సందర్శిం చారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం గా పూర్తి చేసేందుకు అక్కడికక్కడే పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సంవత్సరంలోనే పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పనులు పూర్తి చేస్తామని ఉత్తమ్కుమార్ రెడ్డి అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల్లో భాగంగా కొల్లాపూర్ మండలం నార్లాపూర్ వద్ద నిర్మించిన అంజనగిరి రిజర్వాయర్ ను మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ప్రణాళిక సంఘం చైర్మన్ చిన్నారెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజేష్ రెడ్డి, కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లో మార్పు తేవాలి

- మద్యం, మనీ, గుండా గిరి, దందా రాజకీయాలకు చరమగీతం పాడాలి
- టీజేఎస్ ప్లీనరీ సమావేశంలో కార్యకర్తలకు పిలుపునిచ్చిన ధర్మార్జున్





**సూర్యాపేట,సెప్టెంబర్ 25(మనం ప్రతినిధి) :** నేటి రాజకీయాల్లో కొనసాగుతున్న మద్యం, మని, గుండా గిరి , దందా రాజకీయాలకు చరమ గీతం పాడాలని తెలంగాణ జనసమిథి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి ధర్మార్జున్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని నేమ్మికల్ గ్రామంలో జరిగిన తెలంగాణ జన సమితి ఆత్మకుర్ మండల పార్టీ ప్లీనరీ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తూ ప్రజలు కేంద్రంగా ప్రజల కోసం పని చెసే కొత్త తరం రాజకీయ నాయకత్వాన్ని తయారుచేసి పారదర్శకత్వం కూడుకున్న ప్రజాస్వాంక సంస్కృతిని సామాజిక న్యాయాన్ని సాధించడమే తమ లక్ష్యమని ధర్మార్జున్ తెలిపారు.తాను నియోజకవర్గంలో సేంద్రీయ వ్యవసాయం లాంటి ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య రాజకీయాల కొరకు గ్రామాలలో విద్యావంతులైన తటస్తులైన కొత్త తరాన్ని ప్రోత్సహిస్తు జనసమితి పార్టీ నీ బలోపేతం చేస్తున్నామ ని గర్వంగా చెప్పుకొచ్చారు. ఇది కొంతమందికి జీర్ణం కాకపోవచ్చు. ఇది కొంతమందికి అర్థం అవ్వకపోవచ్చు కానీ దీర్ఘ కాలిక లక్ష్యంతో తాను నియోజకవర్గంలో పనిచేసున్నట్లు వెల్లడించారు. స్వర్గీయ జయశంకర్ సార్ అందించిన సైదాంతిక స్పూర్తి తో పాటు ప్రజాస్వామ్య రాజకీయాల కొరకు పోరాడిన విప్లవ ప్రజాస్వామిక ఉద్యమకారులని ఆదర్శంగా తీసుకొని తాము ముందుకు సాగుతామని అన్నారు.. మారాల్సింది పాలకులు మాత్రమే కాదని పాలన రాజకీయ విధానాలని ఆ వైపుగా ప్రజలను సమాయత్తం చేయుట కొరకు తెలంగాణ ఉద్యమ నేత కోదండరాం చేపట్టిన ఈ మహా యజ్ఞంలో దీర్ఘకాలిక యుద్ధంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాడాలని పేర్కొన్నారు మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ జిల్లా పార్టీ కార్యదర్శి బొడ్డు శంకర్ ,లీగల్‌సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, కో కన్వీనర్ వీరేష్ నాయక్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ ,మండల పార్టీ కోఆర్డినేటర్ జాతోత్ శ్రీనివాస్, రైతు సమితి నాయకులు పందు రాములు గౌడ్, సామ శ్రీనివాస్ రెడ్డి ,తగు ల జనార్ధన్ , వర్రె సైదులు యాదవ్, ముద్దం జాన్ రెడ్డి ,పుప్పాల సాయి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ప్లీనరీ కొన్ని తీర్మానం ఆమోదించడం జరిగింది.

## జాలే నరసింహారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు



**చందంపేట, సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** చందంపేట మండలంలోని చిత్రియాల గ్రామ పంచాయతీలో పలు పార్టీలకు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చిత్రియాల బడుగు బలహీన వర్గాల ఆపద్భాంధవుడు ఈత్రియాల పేద ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే మహా నాయకుడు పేద ప్రజలకు ఆపద వస్తే నేనున్నానంటూ అభయ హస్తా అని అందించి ఆదుకునే నాయకుడు పేదలంటే ప్రాణం ఇచ్చే నాయకుడు జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు చైర్మన్ అనంతరం జాలే నరసింహారెడ్డి మాట్లాడుతూ ఎంఎల్ఏ ఎంపీ ఎన్నికల్లో ఏ విధంగా మన అభ్యర్థులను నేనావత్ బాలునాయక్, కుందూరురఘువీర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించారో రాబోయే పంచాయతీ మండల పరిషత్ ఎన్నికల్లో మన అభ్యర్థులను అదేవిధంగా గెలిపించాలని కోరారు. పార్టీలో చేరినవారు అప్పల వెంకటేష్ ,పంబల సత్యనారి, గుండె అంకులయ్య ,నల్లబోతు ముత్తయ్య, అంజి బోదయ్య ,నలగంటి చిన వెంకటయ్య ,దూళ్ల పెద బాలయ్య ,మైనం వెంకటయ్య ,గుండె శివ మరియు తదితరులు చేరినారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, కాంగ్రెస్ నాయకులు బందేల తిరుపతయ్య ,కాకునూరి అంకులు, బాలగోని నిరంజన్, సుగూరి రవి, సుగూరి వెంకటయ్య, బోయపల్లి వెంకటయ్య ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభం

**మునుగోడు, సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితో కచలాపురం నుండి నేరటోనిగూడెం మీదుగా సింగారం వాగు వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణం పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. దశాబ్దాల కాలంగా ప్రజలు ఎదురుచూస్తున్న బిటి రోడ్డుకు ఈ ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో మోక్షం లభించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పోలగోని సత్యం, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కచలాపురం, మునుగోడు, చీకటి మామిడి గ్రామాల మాజీ సర్పంచులు గురిజ రామచంద్ర, మిర్యాల వెంకన్న, పాలకూరి యాదయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, నాయకులు జిల్ల వెంకన్న, కుంభం భూపాల్ రెడ్డి, జంగం రాములు, వట్టి వెంకట్ రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, రమేష్, శంకర్, యంపల్ల వెంకన్న, నేరటి యాదయ్య, నేరటి సైదులు, నేరటి ఆంజయ్య,నేరటి స్వామి,యంపల్ల లింగయ్య,నగేష్,శంకర్,ఉపేందర్,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొ న్నారు.

## తిప్పర్తిలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు




**నల్లగొండ,సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ మరియు జిల్లా పోలీస్ శాఖ నల్గొండ ఆధ్వర్యంలో తిప్పర్తి బాలుల గురుకుల కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్సైజ్ శాఖ ఎస్సై విజయ కుమార్ గారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు. అదేవిధంగా జిల్లా వయోవృద్ధుల శాఖ అధికారి మునగాల నాగిరెడ్డి గారు మాట్లాడుతూ ఎలాంటి పదార్థాలు డ్రగ్స్ కిందకి వస్తాయి వాటికి విద్యార్థులు ఏ విధంగా ఆకర్షితులు అవుతారు అనే అంశాల గురించి విపులంగా వివరించారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. షీ టీం రాధా కృష్ణ గారు మాట్లాడుతూ ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. షీ టీం కళా బృందాల చే దక్ష మహమ్మారి గురించి పాటల రూపంలో విద్యార్థులకు తెలియజేశారు. అలాగే విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ కానిస్టేబుల్ లింగయ్య గారు మాట్లాడుతూ విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణా గురించి విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ గారు , షీ టీం బృందం , ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్స్, భీమనపల్లి శ్రీకాంత్ , సునీల్, భరత్, రమేష్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మిట్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు



**చిలుకూరు,సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** 2024 మిట్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రపంచ ఫార్మసిస్ట్‌ల దినోత్సవాన్ని వైభవంగా జరుపుకుంది.ఈ సంవత్సరం ఈవెంట్ యొక్క థీమ్ ఫార్మసీ ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం.ప్రపంచ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఫార్మాసిస్ట్‌లు పోషించే కీలక పాత్ర గురించి అవగాహన పెంపొందిస్తూ కళాశాల ఆవరణలో వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఐటీఎస్ కార్యదర్శి,కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి హాజరయ్యారు.రోగుల సంరక్షణలో ఫార్మసిస్ట్‌లు పోషించే కీలక పాత్రను ఆమె నొక్కిచెప్పారు.ఈ రంగంలో శ్రేష్ఠత కోసం కృషి చేయడం కొనసాగించమని విద్యార్థులను ప్రోత్సహించారు.గౌరవ అతిథి అయిన డాక్టర్ ఆర్ ఉమా మహేశ్వర రావు,నేటి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలలో ఫార్మసిస్ట్‌ల అభివృద్ధి చెందుతున్న బాధ్యతలపై తన అంతర్దృష్టిని పంచుకున్నారు,నిరంతర అభ్యాసం,అనుసరణ అవసరాన్ని నొక్కి చెప్పారు.విశిష్ట అతిథి ఎస్ నర్సిరెడ్డి ఫార్మాస్యూటికల్ సైన్స్‌లో పురోగతి ఆవిష్కరణల ప్రాముఖ్యతను ఎత్తిచూపారు.ఫార్మసీ వృత్తిలోని నైతికత,విలువలను కాపాడేందుకు నిబద్ధతతో ఉన్న సిబ్బందిని,విద్యార్థులను ఆయన అభినందించారు.మిట్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ భద్రంరాజు రాము ప్రముఖులకు స్వాగతం పలికి ఫార్మాస్యూటికల్ రంగంలో పెరుగుతున్న అవకాశాల గురించి వివరించారు.విద్యార్థుల ప్రయత్నాలను ఆయన అభినందించారు.సమాజ శ్రేయస్సుకు దోహదపడే వృత్తిని కొనసాగించాలని వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ శివలీల,ఎన్ వెంకటరమణ,ఫార్మసీ విభాగం సభ్యులు షాజనా బేగం,వై లావణ్య,వై రమ్య,వై వరలక్ష్మి,షేక్ అబ్దుల్ నబీ,స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ డీన్ బి శ్రీనివాస్,పరిపాలన అధికారి రామారావు,గ్రంథాలయ శాఖ ఎం. నాగరాజు,మెకానికల్ ఇంజినీరింగ్ హెచ్ఓడి సాయి భార్గవ్,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్,మిట్స్ ఇతర విభాగాధిపతులు,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఫార్మసీ వృత్తిపై అవగాహన పెంపొందించడానికి ఉద్దేశించిన వివిధ కార్యకలాపాలు మరియు పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం గ్రాండ్‌గా విజయవంతం కావడానికి అధ్యాపకులు మరియు సిబ్బంది అందించిన సహాయాన్ని గుర్తించిన శ్రీ సాయి భార్గవ్ కృతజ్ఞతలు తెలుపుతూ వేడుకలు ముగిశాయి. ఆరోగ్య సంరక్షణలో భవిష్యత్తు నాయకులను ప్రోత్సహించడంలో సంస్థ యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ ఈవెంట్ అద్భుతమైన విజయాన్ని సాధించింది.

## ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి




**చండూరు,సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** జనసంఘ్ వ్యవస్థాపకులు, బిజెపి సిద్దాంత కర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు చండూరు మున్సిపల్ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. మహా సభ్యత్వ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ప్రతి బూత్ లో 100 సభ్యత్వాలు పూర్తి చేస్తే దీన్ దయాళ్ జీ గారికి నిజమైన నివాళులు అర్పించినట్లు అని అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, సీనియర్ నాయకులు మంచుకొండ రామ్మూర్తి, సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, రాష్ట్ర స్టడీ సర్కిల్ భూతరాజు శ్రీహరి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పేర్ల గణేష్, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి, జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు సోమ శంకర్, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి సామ వెంకట్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి శివ, రావిరాల శ్రీను, చెనగాని శేఖర్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాధగోని స్వామి, యువ మోర్చ మున్సిపల్ అధ్యక్షుడు దోటి శివ, చిట్టిప్రోలు వెంకటేశం, గొల్లూరి వెంకన్న, పాలకూరి నరసింహ, మంచుకొండ సాగర్, గండూరి మల్లేష్, శంకర్,రాజు,ప్రకాష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీలో స్వచ్ఛ సర్వేక్షన్- 2024




**చండూరు, సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం ఉదయం చండూరు మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో రాబోయే గాంధీ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబరు17 నుండి అక్టోబర్2 వరకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ -2024 లో భాగంగా నిర్వహించిన స్వచ్ఛ తెలంగాణ-స్వచ్ఛ చండూరు కార్యక్రమంలో విద్యార్థులకు పర్యావరణం,పరిశుభ్రత పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు విద్యార్థుల చేత స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా హి సేవా అక్షర ఆకారంలో విద్యార్థుల ప్రదర్శించిన మానవహారం చూడ ముచ్చటగా ఉన్నది. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి అందరూ మంచి అలవాట్లు నేర్చుకోవాలనీ,పర్యావరణాన్ని పరిరక్షించాలనీ,మన చుట్టుప్రక్కల వారికి కూడా స్వచ్ఛత పైన అవగాహన కల్పించాలని తెలియజేశారు.మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని, వివిధ రోగాలకు దూరంగా ఉండవచ్చని అయన సూచించారు. ప్లాస్టిక్ ను నిషేధించాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ యం.అరవింద్ రెడ్డి, వార్డు అధికారులు పూర్ణ చంద్రరావు,బిక్షం,బిల్ కలెక్టర్ మహేష్, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, కందుల కృష్ణయ్య,పులిపాటి రాధిక, విజయకుమారి, చంద్రశేఖర్, గణేష్, యాదయ్య, యాదగిరి మరియు ఇతర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బస్ డిపో ఏర్పాటు చేయాలని రాస్తారోకో




**తిరుమలగిరి,సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** మండల కేంద్రంలో ని తిరుమలగిరి పాత గ్రామంలో బస్ డిపో నిర్మాణం చేయాలని తెలంగాణ చౌరస్తాలో బుధవారం గంటపాటు నిర్వహించారు. ఈ సందర్భంగా బస్సు డిపో నిర్మాణ కమిటీ కన్వీనర్ లింగయ్య మాట్లాడుతూ తిరుమలగిరిలో బస్సు డిపో నిర్మాణం చేసినట్లయితే తుంగతుర్తి ప్రాంతమంతా అభి వృద్ధి చెందుతుందని చెప్పారు. ప్రజల సౌకర్యతోపాటు ఆర్టీసీ కూడా అధిక లాభాలు చేకూరుతుందని చెప్పారు.తిరుమలగిరిలో బస్టాండ్ ఏర్పాటు చేయాలని అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉన్నదని ఆ పోరాటాల ఫలితంగానే తిరుమలగిరిలో బస్టాండ్ నిర్మాణం చేశారని చెప్పారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం కోసం కృషి చేయాలని లేనట్లయితే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజలు సరి అయిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్ డిపో సాధన కమిటీ ఎస్ కె .పాషా, సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ కందుకూరు సోమయ్య, సామాజిక ఉద్యమ నాయకులు కందుకూరి ప్రవీణ్, పోరెల్ల లక్ష్మయ్య, చిలకల రమేష్,లింగయ్య, మాజీ సర్పంచి హరిచంద్ర నాయక్, మాజీ సర్పంచి కందుకూరి సోమయ్య,బత్తుల శ్రీధరు, యాకూబ్ నాయక్, తన్నీరు రాం ప్రభు, యాదగిరి, కడారి లింగయ్య, నలుగురి రమేష్, యాదగిరి, దుస్స రామ్మూర్తి, గంటా సందీపు, తదితరులు పాల్గొన్నారు.

## స్మరణమే తప్ప మరణం లేని గాయకుడు బాలు



**సూర్యాపేట,సెప్టెంబర్ 25(మనం ప్రతినిధి) :** స్వర్ణ మే తప్ప మరణం లేని గాయకుడు పద్మశ్రీ పండితారాధ్యుల బాల సుబ్రమణ్యం అని సుధాకర్ పీవిసి అధినేత మీలా మహదేవ్,మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్ది రెడ్డి గణేష్ అన్నారు. బుదవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుధా బ్యాంక్ లో బాలసుబ్రమణ్యం 4 వర్ధంతి పురస్కరించుకొని సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు నేడు ఆయన వర్ధంతి జరుపుకుంటున్నారని తెలిపారు. 19 భాషల్లో 50 వేల పాటలు పాడి 3 తరాలకు ఆయన తన గాత్రాన్ని అందించారని కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న మహానేత ఆయనని కొనియాడారు. ఎస్పీ బాలసుబ్రమణ్యానికి సూర్యాపేట సుధా బ్యాంకుకు సుధాకర్ పివిసికి ఎంతో అవినాభావ సంబంధం ఉందన్నారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో ప్రారంభమై అర్ధరాత్రి మీ గుడిలోనూ ఏ వీధిలోను ఓ లాలి పాట తోనే ఆయన ప్రస్థానం ఉందన్నారు. మానవ జీవన స్రవంతి లో ఆయన పాట ఒక భాగము అని అన్నారు. అలాంటి మహానుభావుని స్మరించుకోవడం సంగీత అభిమానులకు బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో సుధా బ్యాంకు డైరెక్టర్లు కక్కిరేనీ చంద్రశేఖర్, బోనగిరి భాస్కర్, . పానుగోటి నిర్మల, ఇరిగి కోటేశ్వరి,గెల్లి అంజన్ ప్రసాద్,గుండా రమేష్, మహంకాళీ సోమయ్య, కర్నాటి కృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కల పంపిణీ



**భువనగిరి, సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బుధవారం భువనగిరి పట్టణంలోని స్థానిక 19, 20, 21, మరియు 35వ వార్డులలో ఇంటింటికి పూల మొక్కలు మరియు పండ్ల మొక్కలను (దానిమ్మ, ఉసిరి, మందార, జామ, నిమ్మ, మల్లెపువ్వు మొదలగు మొక్కలు) మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేయబడతాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి ఈ మొక్కలను నాటి, వాటి సంరక్షణ బాధ్యతలు చూసుకోవాలని కోరారు. అందరూ కూడా పర్యావరణ పరిరక్షణ కొరకై కంకణ బద్దులు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వడిచేర్ల లక్ష్మి కృష్ణ, పచ్చాల హేమలత జగన్ మోహన్, తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్, వార్డు అధికారులు, పురపాలక అధికారులు, రిసోర్స్ పర్సన్లు, సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక లారీ పట్టివేత కేసు నమోదు

**అనంతగిరి ,సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న లారీపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఆంధ్ర నుండి కోదాడ పరిసర ప్రాంతాలకు ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం మేరకు మండల పరిదిలోని బొజ్జగూడెం గ్రామ శివారులో టి ఎస్19 టి 3938 నంబర్ గల లారీని పట్టుబడి చేసి రేవెల్ల శ్రీనివాస్ వేముల గోపి సాయి ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, సౌకర్యాల ప్రతిపాదనలు సమర్పించాలి
- జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం బ్యూరో):** ప్రభుత్వాసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులకు మెరుగైన వసతులతో వైద్య సేవలందించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధాన ఆస్పత్రిలోని క్యాజువాలిటి, ఏఎంసి, జనరల్ వార్డులు, వెయిటింగ్ హాల్, ఐసియూ, ఫార్మసి, మెడికల్ రూమ్‌లు, ఓపి, ఫిజియోథెరపి రూమ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగుల సహాయకులతో కలెక్టర్ మాట్లాడి, అందుతున్న సేవలు, ఆస్పత్రిలో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆసుపత్రికి అవసరమైన పరికరాల, సౌకర్యాల గురించి ప్రతిపాదనలు త్వరగా అందించాలన్నారు. రోగులకు అందించే పౌష్టికాహారం, భోజనం రుచికరంగా, పౌష్టికాహారంతో కూడుకున్నదై ఉండాలని సూచించారు. ఆసుపత్రిలో మందుల రికార్డులు, ఇతర రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. ఆసుపత్రిలోని ఆర్.ఓ.బి. ప్లాంట్ నిర్వహణ వివరాలు తెలుసుకున్న కలెక్టర్ అవసరాల మేరకు నూతన ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. టూ వీలర్ పార్కింగ్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగికి వైద్యం నిమిత్తం ఏ విభాగం ఎక్కడ ఉంటుందో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, టాయిలెట్ మరమ్మత్తు పనులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్డిఎస్ కమిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, సీఎస్ఆర్ఎంఓ డా. కళావతి బాయి, డిప్యూటీ సీఎస్ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పోలీస్ డ్యూటీ మీట్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం న్యూస్):** న్యాయం జరగాలంటే సరైన , అధారాలు, నేర దర్యాప్తు చాల కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. జిల్లా స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కార్యక్రమాన్ని బుధవారం పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. పోలీస్ శిక్షణ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నుండి 40 పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్ , ఫింగర్ ప్రింట్స్, హ్యాండ్లింగ్, లిఫ్టింగ్ , ప్యాకింగ్ విభాగంలో, బాంబు డిస్పోజల్ స్క్వాడ్, పోలీస్ జాగిల విభాగంలో ట్రాకింగ్, ఎక్స్ప్లోజివ్ విభాగాల్లో పోటీలు, ఫొటోగ్రాఫీ, వీడియోగ్రాఫీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం, కేసుల దర్యాప్తులో మెళకువలు నేర్చుకునేందుకు పోలీస్ డ్యూటీ మీట్ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా పోలీసు నైపుణ్యాలను ప్రదర్శించడానికి, ఆలోచనలను మార్పిడి పోలీసుల చేసుకోవడానికి తెలుసుకొనేందుకు చక్కని అవకాశం తీసుకొని ఉత్తమ ప్రతిభ చూపాలని అన్నారు. జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ విజేతలకు మంచి గుర్తింపు వుంటుందని అన్నారు. ప్రతిభ చూపిన వారికి రాష్ట్రాలు,జాతీయ స్థాయిలో జరిగే పోలీస్ డ్యూటీ మీట్ కు వివిధ ప్రాంతాల నుండి పోలీసు అధికారుల మధ్య మరింత సహకారం, ప్రోత్సహం లభిస్తుందని అన్నారు. సంక్లిష్టమైన కేసులు పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు.సైంటిఫిక్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ప్రాముఖ్యతను వివరించారు. పోలీస్ డ్యూటీ మీట్లో పాల్గొనే వారందరూ తమ అత్యుత్తమ ప్రదర్శనను అందించాలని రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్, ఏసీపీ రవి, సాంబరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు సహకరించాలి

- భూ సేకరణలో నష్టపోతున్న బాధితులకు మెరుగైన నష్టపరిహారం
- నేషనల్ హైవే భూసేకరణ బాధితులతో కలెక్టర్ సమావేశం



**ఖమ్మం, సెప్టెంబర్ 25 (మనం న్యూస్):** అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. చింతకాని మండలం కోదుమూరు, బస్వాపురం, కొనిజర్ల మండలం మునగాల, గోపతి, వైరా మండలం సిరిపురం, సోమవరం, పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామాల్లో సేకరణ చేసే భూ యజమానులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు. భూ సేకరణ కు అవార్డ్ పాస్ చేసినట్లు, ప్రభుత్వ పరిధిలో ఉన్న మెరుగైన పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. హైవే తో మిగులు భూములకు డిమాండ్ పెరుగుతుందని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా అభివృద్ధి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- నీటి ప్రవాహక దారులను ఆక్రమిస్తే విపత్తులు తప్పవు
- రోడ్ల విస్తరణ వల్ల భూములకు మంచి ధర
- 16వ డివిజన్ లో 50 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ
- పనులకు మంత్రి శంకుస్థాపన



**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం బ్యూరో):** మనం చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పర్యటించి 16వ డివిజన్, శ్రీరాంనగర్, రోడ్ నెం. 13 లో రూ. 50 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిని అధికారులు, ప్రజా ప్రతినిధులు మనసు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. డ్రెయిన్ నిర్మించడం వల్ల భవిష్యత్తులో ఈ డివిజన్‌లో నీరు నిల్వ ఉండే పరిస్థితి రావద్దని, నాణ్యతతో కూడిన పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. కార్పొరేటర్ల దగ్గర ఉండి పని చేయించాలని, నాణ్యతను పరిశీలించాలని మంత్రి తెలిపారు. రోడ్డు నిర్మాణం, విస్తరణల వల్ల ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మన భూములకు మంచి ధరలు వస్తాయని అన్నారు. పట్టణం పరిశుభ్రంగా ఉండాలని, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి కావాలని, నాలాలను, రోడ్లను ఆక్రమించడం వల్ల చాలా నష్టాలు కలుగుతాయని మంత్రి పేర్కొన్నారు. పట్టణంలో గ్రీనరీ పెంచేందుకు విద్యుత్ తీగలకు దూరంగా మొక్కలు నాటాలని మంత్రి సూచించారు. వానలు లేని కాలంలో ప్రతి భూమి సాధారణంగా కనిపిస్తుందని, నీటి ప్రవాహక దారులను ఆక్రమించడం వల్ల వరదలు వంటి విపత్కర పరిస్థితుల్లో చాలా ఇబ్బందులకు గురి కావాల్సి ఉంటుందని అన్నారు. అభివృద్ధి పనుల్లో పేదలకు ఎక్కడ అన్యాయం కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. వెలుగుమట్ల పార్క్ అభివృద్ధి చేస్తామని, ఏవైనా ఆక్రమణలు తొలగించాల్సిన పరిస్థితులలో పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలం మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. విద్యాపరంగా, వైద్య పరంగా అభివృద్ధి పరంగా ఖమ్మం పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా అన్ని చర్యలు తీసుకుంటామని, దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ సంపత్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సిహెచ్. స్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాల పారిశుధ్యంలో మార్పు దిశగా చర్యలు



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- డంప్ షెడ్ లకు వెంటనే సిసి రోడ్లు వేయించాలి
- తడి, పొడి చెత్త సెగ్రిగేట్ చేసేందుకు సంపూర్ణ ప్రణాళిక రూపొందించాలి
- పారిశుధ్య సిబ్బందిని క్షేత్రస్థాయిలో సంపూర్ణంగా వినియోగించాలి
- మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం బ్యూరో):** పట్టణాల పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధి, పరిపాలనలో ప్రాధాన్యతలను ముందుగా గుర్తించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణపై ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ అంశంలో గ్రిప్ కొంత కోల్పోతున్నామని, పట్టణాలలో ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణాల ఎంట్రీ, ఎగ్జిట్ వద్ద చెత్త ఉంటే మనం ఎంత ప్రయత్నం చేసినా పట్టణ పారిశుధ్యానికి మంచి పేరు రాదని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ పై అధికారులు శ్రద్ధ వహించాలని, భూమి అందుబాటులో ఉంటే వెంటనే డంప్ షెడ్ కు సిసి రోడ్డు వేయాలని, భూమి లేని పక్షంలో భూ సేకరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ నుంచి రోజుకు ఎంత చెత్త వస్తుందో అంచనాలు రూపొందించాలని, దీనికి అనుగుణంగా డంప్ షెడ్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. డంప్ షెడ్ వద్ద సెగ్రిగేషన్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఇంటి నుంచి డంప్ యార్డ్ వరకు తడి, పొడి చెత్త సెగ్రిగేట్ చేసేందుకు సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు నిరంతరం అవగాహన కల్పన, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించిన తర్వాత క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు మొదలగు వివిధ వర్గాలకు చెందిన ప్రజలను భాగస్వామ్యం చేయాలని అన్నారు. పట్టణాల్లో చెత్త అధికంగా ఉండే స్పాట్స్ లలో 15 స్పాట్స్ ను గుర్తించి వాటిని ముందుగా శుభ్రం చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలలో మనం చేస్తున్న పనిని ప్రజలకు తెలిసేలా చూడాలని, శుభ్రం చేసిన ప్రాంతాల ఫోటోలు శుభ్రం చేయడానికి ముందు, తర్వాత తీసి వాటిని ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణాల్లో ఉన్న వ్యాపార, వాణిజ్య సంస్థల చెత్త తొలగింపుకు వారితో సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని అన్నారు. పట్టణాల్లోని పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో వంద శాతం రెగ్యులర్ గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అటెండెన్స్ పక్కాగా పర్యవేక్షించాలని, ప్రతి ఒక్కరికి నిర్దిష్ట బాధ్యతలు అప్పగించాలని అన్నారు. జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పన్ను వసూలు పై శ్రద్ధ వహించి పూర్తి స్థాయిలో చేయాలని, అదే విధంగా స్థానిక పరిస్థితుల ఆధారంగా వాణిజ్య వ్యాపార సంస్థల ప్రాపర్టీ టాక్స్ రివాల్యుయేషన్ చేయాలనీ కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, డి.ఎం.ఎఫ్.టి, పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి నిధులు, ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతినీ అదనపు కలెక్టర్ సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు రవి బాబు, అహ్మద్ షఫీఉల్లా, వేణు, మెప్మా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్టిఫికెట్ల జారీకి కట్టుదిట్టమైన చర్యలు

- వరద బాధితులు కోల్పోయిన వివిధ రకాల సర్టిఫికెట్ జారీ కోసం ప్రత్యేక క్యాంపుల ఏర్పాటు
- 237 పాఠశాలల్లో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం బ్యూరో):** వరద బాధితులు కోల్పోయిన వివిధ రకాల సర్టిఫికెట్ల జారీకి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ పేర్కొన్నారు. బుధవారం ముంపు బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీ, పాఠశాల విద్యలో తీసుకుంటున్న చర్యలపై కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరదల కారణంగా దెబ్బతిన్న ఇండ్లలో వరద బాధితులు కోల్పోయిన సర్టిఫికెట్ల జారీకి ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లోని ఇండ్ల వద్ద నిర్వహించిన సర్వే ఆధారంగా ఇప్పటి వరకు దాదాపు పదవ తరగతి సర్టిఫికెట్ల కోసం 680, ఇంటర్ 454, డిగ్రీ/బీటెక్ సంబంధించి 94, పీజి 47, పాస్ పోర్ట్ కొరకు 29 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అదే విధంగా రెవెన్యూ కి సంబంధించి ఆదాయ సర్టిఫికెట్లు 269, కుల ధ్రువీకరణ పత్రాలు 376, నివాస ధ్రువీకరణ పత్రాలు 189, ఓబిసి సర్టిఫికెట్లు 77, పాస్ పుస్తకాలు 88, ఆధార్ కార్డు 388, రేషన్ కార్డు 182 కోల్పోయినట్లు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. విద్యా సర్టిఫికెట్లకు సంబంధించి విద్యార్థి పేరు, చిరునామా, పాసైన సంవత్సర వివరాలు విద్యా శాఖకు జిల్లా యంత్రాంగం ద్వారా ప్రతిపాదనలు పంపి సర్టిఫికెట్ల జారీ చేయిస్తామని అన్నారు. పాస్ పోర్ట్ అధికారులతో కూడా మాట్లాడి వాటిని జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రెవెన్యూ సంబంధిత సర్టిఫికెట్ల జారీ కోసం ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రాబోయే రెండు, మూడు వారాలలో పూర్తి స్థాయిలో ప్రజలందరికీ వారికి సంబంధించిన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ పూర్తి చేసే దిశగా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. జిల్లాలోని 237 ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు సెల్ఫ్ డిఫెన్స్ లో శిక్షణ అందించేందుకు వారానికి 3 రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని, దీనికోసం 120 మంది మాస్టర్లను తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రతి బుధవారం జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో పర్యటించి మధ్యాహ్న భోజన నాణ్యతను తనిఖీ చేసి, విద్యార్థులకు మెరుగైన భోజనం అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందిస్తున్నారని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్ పకడ్బందీగా జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థుల హాజరు, పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహణను కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. జిల్లాలోని 50 పాఠశాలల్లో ముందస్తుగా ఇంగ్లీష్ ల్యాబ్ లను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో దశల వారీగా జిల్లా వ్యాప్తంగా ఈ ల్యాబ్ లను విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం పాత్రికేయులు అడిగిన వివిధ సందేహాలకు, ప్రశ్నలకు అదనపు కలెక్టర్ సమాధానాలు చెప్పారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (మనంప్రతినిధి):** జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరం లో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .. జిల్లాలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరూ వైకల్యం బారిన పడకుండా, ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు లేకుండా, రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే రోడ్డు ప్రమాదాల వివరాలు నమోదు చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై కేజీ వీల్స్ తిరగకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా నివారించడానికి జాతీయ రహదారి పక్కల ఉన్న గ్రామాలలో పోలీసు కళా బృందాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ఫస్ట్ రెస్పాండర్ గా ఉండేందుకు జాతీయ రహదారుల పక్కన ఉండే పెట్రోల్ బంకులు, దాబాలలో పనిచేసే వారికి, యువతకు, ప్రథమ చికిత్స, సీపీఆర్ పై అవగాహన కలిగించాలన్నారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు



జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ఆయా ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు. అటవీ ప్రాంతం ఉన్న ప్రాంతాల్లో నెమ్మదిగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓవర్ లోడింగ్ వాహనాలపై తగు చర్యలు తీసుకోవాలని రవాణా శాఖాధికారి సదానందం కు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వరరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ తానాజీ,జిల్లా వైద్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, డి సి హెచ్ ఓ రవిబాబు, కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, ఇల్లందు మున్సిపల్ కమిషనర్లు, కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 25 (మనం ప్రతినిధి):** దివ్యాంగులకు అంగవైకల్యం అడ్డు కాదని, ఆత్మన్యూనత భావాన్ని పక్కనపెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి తెలిపారు. ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా బుధవారం కొత్తగూడెంలోని బాబు క్యాంప్ లో ఉన్న భవిత సెంటర్‌లో మూగ, చెవిటి పిల్లలకు మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగ న్యాయమూర్తి మాట్లాడుతు అంగవైకల్యాన్ని జయించి చాలామంది దివ్యాంగులు అనేక రంగాలలో విజేతలుగా రాణించాలని కొనియాడారు. ఈ సందర్భంగ కొత్తగూడెంలోని పన్నాలాల్ టెక్స్‌టైల్ అధినేత సరంజన్ కుమార్ అగర్వాల్ బదిరులకు వినికిడి మిషన్ ను న్యాయమూర్తి చేతుల మీదుగ అందించారు. పిల్లలకు బిస్కెట్, చాక్లెట్స్‌ను న్యాయమూర్తి అందించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతు దివ్యాంగ పిల్లలకి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బధిర పిల్లలకు కొత్తగూడెం మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ రాధామోహన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి న్యాయమూర్తి జి. భానుమతి హియరింగ్ ఎయిడ్ లను అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, కొత్తగూడెం గవర్నమెంట్ హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఎం. రాధా మోహన్, న్యాయవాదులు అడపాల పార్వతి ,మెందు రాజమల్లు, ఎంఈఓ జుంకీలాల్, డాక్టర్ బి. బాలాజీ, డాక్టర్ కే.సామ్సన్, నాగరాజు, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్, భవిత సెంటర్ టీచర్ పొన్నం సిద్దయ్య, శ్రీరామ్, సంతోష్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## 28న 850 ఖాళీల భర్తీకై జాబ్ మేళా

**ఖమ్మం, సెప్టెంబర్ 25(మనం న్యూస్):** ఖమ్మం, కొత్తగూడెం, నేలకొండపల్లి, హైదరాబాద్ లలో ఉన్న వివిధ కంపెనీలలో ఉన్న 850 ఖాళీ ఉద్యోగాల భర్తీకి గాను ఈ నెల 28న ఉదయం 10.00 గంటల నుండి సాధ్నిక ఎస్.ఆర్. అండ్ బి.జీ.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అపోలో ఫార్మసీ, అపోలో హెల్త్ కేర్, మెడ్ ప్లస్ ఫార్మసీ, హెటరో ల్యాబ్స్ లిమిటెడ్, మధుకాన్ షుగర్ అండ్ పవర్ లిమిటెడ్, సత్య మైక్రో క్యాపిటల్ లిమిటెడ్, ముత్తూట్ మనీ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ పే, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, టోపికో ఇన్సూరెన్స్ బ్రోకింగ్ (భారత్ హ్యుందాయ్), ఫ్యూచర్ ఐటి సొల్యూషన్స్, స్కినీడర్ ఎలక్ట్రిక్ ఇండి.

మనం



## సొసైటీ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపిన రైతులు

- రైతు రుణమాఫీ కాకపోవడంతో ఆగ్రహించిన రైతులు
- 11 మంది రైతులను పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు



**చిలుకూరు,సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** మండలం రైతులకు రుణమాఫీ మంజూరు కాకపోవడంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపిన సంఘటన చిలుకూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది.రైతులు తెలిపిన వివరాల ప్రకారంమండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సి ఈ ఓ తమ పేర్లను ఆన్లైన్ లో నమోదు చేయకపోవడం వలన సుమారు 41 మంది రైతులకు రుణమాఫీ కాలేదని అన్నారు.రెండు నెలలుగా రుణమాఫీ కావడం లేదని కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఉన్న కనీసం పట్టించుకోవడం లేదని ఏమి చేసుకుంటారో చేసుకో అంటున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని తాము 15000,50000 వేల రూపాయల రుణమాఫీ ఎందుకు కాదని ప్రశ్నించారు.సీఈఓ సిబ్బంది నిర్లక్ష్యం వలన తమకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత సీఈఓ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయానికి తాళం వేసి నిరసన వ్యక్తం చేస్తున్న ఘటన స్థలానికి కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి చేరుకుని ఆందోళన విరమింపచేసే ప్రయత్నం చేశారు.అనంతరం 11 మంది రైతులను ఆటోలో పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## పోలీస్ వృత్తి నైపుణ్యాలపైన డ్యూటీ మీట్ నిర్వహణ

- కేసుల దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్, నేర పరిశోధన ఫోటోగ్రఫీ డాగ్ స్క్వాడ్
- బాంబు డిస్పోజల్ టీం,లాంటి అంశాలలో పరీక్షలు



**నల్లగొండ, సెప్టెంబర్ 25(మనం ప్రతినిధి) :** జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులు, సిబ్బంది పోలీసు వృత్తి నైపుణ్యాలపైన జిల్లా స్థాయి డ్యూటి మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి గారు ప్రారంభించి మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో కేసుల దర్యాప్తు, నేర పరిశోధనలో మెలుకువలు ఎంతో దోహదపడతాయని అన్నారు. మనం నిర్వహించే విధుల పట్ల మెలుకువలు పెంపొందించుకోవాలని అన్నారు. ఈ జిల్లా స్థాయిలో నిర్వహించే కేసుల దర్యాప్తు ,ఫోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్స్, నేర పరిశోధనలో ఫోటోగ్రఫీ, విడియో గ్రఫీ, డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ టీం,లాంటి అంశాలలో పట్టు సాధించి జిల్లా స్థాయి నుంచి జాతీయస్థాయిలో ఎంపిక కావాలని అన్నారు. ఈ డ్యూటీ మీట్ ఉద్దేశం పోలీసు అధికారుల మరియు సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరచడం, వాటి వినియోగాన్ని ప్రోత్సహించడం అని, ఇందులో గెలుపొందిన వారిని రేంజ్ మీట్ కి పంపడం జరుగుతుంది. తదుపరి స్టేట్ మీట్ కి ఆతరువాత నేషనల్ మీట్ కి పంపడం జరుగుతుంది అని అన్నారు అక్కడ గెలుపొందిన వారికి నగదు బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు నాయక్ , ఎస్బి డీఎస్పీ రమేష్,ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవ రావు , రిజర్వు ఇన్స్పెక్టర్లు, శ్రీను,సంతోష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ట్రైనర్‌గా సర్టిఫికెట్ ఆఫ్ ది బెస్ట్ ఫర్ ఫార్మర్ అవార్డు అందుకున్న రెహనా షేర్ అలీ



**కోదాడ,సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ మోటివేటర్ గంపా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 30 రోజులు ఆన్లైన్లో జరిగి ఆఫ్లైన్ హైదరాబాదులో మినర్వా గ్రాండ్ హోటల్ లో రెండు రోజులు మోటివేషనల్ స్పీకర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ జరిగింది.ఈ ప్రోగ్రాంలో బెస్ట్ మోటివేషన్ స్పీకర్ టి టి డబ్ల్యు ఎస్ 170 బ్యాచ్ లో 60 మంది వివిధ జిల్లాల నుండి పాల్గొనగా సూర్యాపేట జిల్లా కోదాడ నుండి రెహనా బేగం ఎన్నిక కావడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ స్ఫూర్తి ఫౌండేషన్ అధినేత శ్యామ్ రాథోడ్,మెంటర్స్ వెంకటేష్,ప్రసాద్,పర్వీన్,హైమా,లక్ష్మీదేవి ప్రముఖ ట్రైనర్స్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అండ్ అవార్డు తీసుకున్నారు.

## ఇంచార్జ్ ఎంఈఓకు సన్మానం

**వలిగొండ, సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న సుంకోజు భాస్కర్ ఇంచార్జ్ ఎంఈఓ గా నియామకం కావడంతో ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బత్తిని సహదేవ్, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, మైసొల్ల యాదగిరి, మైసొల్ల మత్స్యగిరి, ఎల్ఐసి లక్ష్మయ్య, బొలుగుల నరసింహ, దుర్గ, ఉపాధ్యాయులు జిలాని, నాగేందర్, స్వామి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌జెపీఐ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా జటావత్ నరేష్ నాయక్



**రంగారెడ్డి,సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా జటావత్ నరేష్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కేవీ గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కేవీ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు చామకూర రాజు ఆదేశాల మేరకు జటావత్ నరేష్ నాయక్ ను తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించడం జరిగిందని తెలిపారు. నూతనంగా నియమితులైన జటావత్ నరేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు, కార్మికులు, కర్షకులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని, ఆయా సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి పాటుపడతానని అన్నారు. తనను పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కేవీ గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి వేముల కొండల్ గౌడ్ తదితరులకు జటావత్ నరేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



**భూపాలపల్లి,సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** ఈనెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. రాజీమార్గం రాజమార్గమని, పగ, ప్రతీకారాలతో ఏమీ సాధించలేమని, రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్లే నని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులలో మరియు ఇతర రాజీపడదగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని, చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. పోలీస్ అధికా రులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్ళు, పోలీసులు రాజీపడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలను, పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# ఘనంగా గురువందన కార్యక్రమం



**చిట్యాల, సెప్టెంబర్ 25( మనం న్యూస్) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వ్యాస పౌర్ణమి సందర్భంగా గురు వందన కార్యక్రమం చిట్యాల మండల కేంద్రంలోని హైస్కూల్ లో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కానుగుల.రఘుపతి, ప్రధాన కార్యదర్శి గోపగాని. భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి, తహశీల్దార్ నల్లబెల్లి.హేమ,ఎంపిడిఓ ఐత. రామకృష్ణ విశిష్ట అతిథి పులి.సరోత్తంరెడ్డి, ప్రధాన వక్త బుర్ర.సదయ్య తపస్ జిల్లా అధ్యక్షుడు ములకల్ల తిరుపతి , ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటరామిరెడ్డి, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హేమ మాట్లాడుతూ బుధవారం ఈ స్థానంలోఉండడానికి కారణం ఉఉపాధ్యాయులే అని తెలిపారు. ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని కొనియాడారు. ప్రభుత్వ స్కూల్లోకి వచ్చే పేద విద్యార్థులను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దాలని చెప్పారు,విశిష్ట అతిథి మాట్లాడుతూ పులి.సరోత్తంరెడ్డిమాట్లాడుతూ భారత్ ను విశ్వ గురువుగా నిలపాలని కోరుతూ ఉపాధ్యాయుల యొక్క పాత్రను గుర్తు చేయడం జరిగింది. తధానంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా మెమోరండం, పూలమాల, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గిరిగాని.కృష్ణ ,జాన్సీ మారబోయిన.మహేందర్.శ్రీరామ్.రఘుపతి.సాధు.మమత.సుధాకర్. కుడికాల. శ్రీనివాస్. లక్ష్మిపతి.మనోహర్. తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధునాతున పరిశోధనతో వ్యవసాయం చేయాలి



**టేకుమట్ల,సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** రైతులు అధునాతన సాంకేతిక పరిశోధనతో కూడిన వ్యవసాయాన్ని అవలంబించాలని బహుళ భారతీయ సంస్థ పారిజాత ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ టీఎంఎస్ దిలీప్ అన్నారు. బుధవారం టేకుమట్ల మండల కేంద్రంలో బహుళ భారతీయ సంస్థ పారిజాత ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ టిఎస్ఎం దిలీప్ ఆధ్వర్యంలో అదునాతన సాంకేతిక పరిశోదనతో రూపొందించిన ఇంప్లిసిట్ కిటకానాశిని పురుగు మందును రైతుల చేతుల మీదుగా విడుదల చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఇంప్లిసిట్ మిరప పంటలో పై ముడత, క్రింది ముడతకు గల కారణమైన తామర పురుగు, నల్లి,రబ్బరు,పురుగు,లద్దె పురుగు, నివారణకు ఇంప్లిసిట్ని విడుదల చేస్తూ రైతులకు అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో తెలంగాణ రీజినల్ హెడ్ ఆర్ రాజేందర్,మార్కెటింగ్ మేనేజర్ ప్రసన్న కుమార్, శ్రావణ్,మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసోత్సవాలు




**చిట్యాల.సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** పోషణ మాసోత్సవాలు అంగన్వాడీ టీచర్ జ్యోతి అద్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిడిపిఓ అవంతి , మెడికల్ ఆఫీసర్ మౌనిక హాజరై ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను తల్లులకు వివరించారు. పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల పిల్లల బరువు ఎత్తు ప్రతినెల తెలుసుకోవాలని అప్పుడే పిల్లలలో లోప పోషణ గుర్తించి తక్కువ బరువునకు గురి అయినట్లయితే తీసుకోవాల్సిన ఆరోగ్య పరీక్షలు అదనపు ఆహారము వ్యక్తిగత శుభ్రత త్రాగే మంచి నీరు వయసులవారిగా ఇవ్వవలసిన టీకాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో 25 మంది పిల్లల బరువు ఎత్తు చూసి ముగ్గురు పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి ఒక గర్భవతికి శ్రీమంతం ఇద్దరు పిల్లలకు అన్నప్రాసన పోషణ మాస ఉత్సవాల సందర్భంగా చేయించారు.ఈ కార్యక్రమంలో జయప్రద సూపర్వైజర్, హెల్త్ సూపర్వైజర్ సంజీవరెడ్డి , విజిత ఏఎన్ఎం , సుమలత అంగన్వాడీ టీచర్స్ సంధ్యారాణి జ్యోతి ఆశ వర్కర్ కృష్ణవేణి మహిళలు పిల్లలు హాజరైనారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



**చిట్యాల,సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** మండలం లో ని పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి బుధవారం పరామర్శించారు.చిట్యాల మండల నర్సయ్య , మధురకవి దినేష్ , యాంసాని భద్రయ్య ,కోడూరి రాజ సమ్మయ్య, భూక్యా పూల్ సింగ్ నాయక్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు.ఆయన వెంట మండల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్,పీఏసీఎస్ చైర్మన్ క్రాంతి కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాంబాబు,యూత్ అధ్యక్షుడు నవీన్,ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్,మాజీ సర్పంచ్ బైరం భద్రయ్య,పులి వెంకటేష్, రాజు నాయక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దామెర రాజు,చిట్యాల మండల నాయకులు పంద్రాల వీరస్వామి, అల్లం రవీందర్, రవీందర్, శ్రీను నాయక్, డా.నాగేందర్,వైకుంఠం, సోషల్ మీడియా కన్వీనర్ రాసురి మొగిలి,లక్కాకుల నారాయణ, రాజేందర్, మాజీ ఉప సర్పంచ్ శంకర్,నరేష్,అజ్మీరా రాజునాయక్, దన్నే రాజు నాయక్, తిరుపతి నాయక్, శ్రీను నాయక్,సమ్మయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో వున్న వారికి ఆపన్న హస్తం 108



**మహాదేవపూర్, సెప్టెంబర్ 25,(మనం న్యూస్) :** ఆపదలో వున్న వారికి నేను న్నానని ఆపన్న హస్తం గావున్న మంటూ 108, 102,1962 ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, భూపాలపల్లి జిల్లా మేరుగు నరేష్ అన్నారు. ప్రమాదం జరిగిన సంఘటననుండి ఫోన్ రాగానే త్వరిత గతిన క్షణాల్లో చేరుకొని క్షతగాత్రులకు ప్రథమ చికిత్స చేసి అందుబాటులో వున్న హాస్పిటల్ చేర్పిస్తున్నామని వారు తెలిపారు. బుదవారం జిల్లాలోని 108,102,1962,సేవల అబులెన్స్ లను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం ఆయా అబలెన్స్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అధు నాతనటెక్నాలజీ తో మెరుగైన వైద్యం అందిస్తూన్నామని వారు పేర్కొన్నారు. మహాదే వపూర్ లోని దయాలిసిస్ సెంటర్ ను పరిశీలించారు. దయాలిసిస్ పేషెంట్లతో వారి స మస్యలు అడిగి తెలుసుకున్నారు. 108సేవలు ఎలా వాడుకోవాలో అక్కడ వున్న డాక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమం లో ఈ ఎం డి సుధాకర్, పైలెట్ హరిబాబు, డాక్టర్ మంజుల, ప్రవీణ్ స్వామి, రియాజ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి




**చిట్యాల, సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మండల పారా లీగల్ వాలంటీర్ ఆరేపల్లి తిరుపతి అన్నారు.ఈ సందర్భంగా ఆయన చిట్యాల మండల కేంద్రంలో ప్రజలను ఉద్దేంచి మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులు,సివిల్ మరియు క్రిమినల్ కేసులు మరియు ఎక్సైజ్, భార్య భర్తల కేసులు యాక్సిడెంట్ కేసుల్లో లోక్ అదాలత్ ద్వారా కాల యాపన కాకుండా సత్వర న్యాయం అందించడం జరుగుతుందని, ప్రజల అందరు ద్వేష భావాలను తగ్గించుకుని, కేసుల్లో రాజీ మార్గాన్ని ఎంచుకోవాలని, రణం కంటే రాజీనయం అని తద్వారా విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని అన్నారు.ఈ అవకాశాన్ని వాడుకుని పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండలంలోని ప్రజలు పాల్గొన్నారు.

## పిఆర్‌టీయు జిల్లా కార్యవర్గంలో పలువురికి చోటు



**మహా ముత్తారం, సెప్టెంబర్ 25 (మనం న్యూస్) :** పిఆర్‌టియు జయశంకర్ భూపాలపల్లి లో జరిగిన ఎన్నికలలో మహాముత్తారం మండలంలోని పలువురు ఉపాధ్యాయులకు చోటు లభించింది స్థంభంపల్లి నుండి ఎం డి సుల్తాన్ పాషా జిల్లా కార్యదర్శి గా, జడ్పీహెచ్ఎస్ ములుగు పల్లి నుండి దాసరి రాజేంద్ర ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు గా, జడ్పీహెచ్ఎస్ మహాముత్తారం నుండి జాటోత్ రాంసింగ్ జిల్లా ఉపాధ్యక్షులుగా, ఎంపీపీ ఎస్ మీనాజీ పేట నుండి సంతోష్ బాబు జిల్లా కార్యదర్శిగా, జడ్పీహెచ్ఎస్ మీనాజిపేట నుండి రవీందర్ రెడ్డి జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు తమ ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రేగురి శుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్ లకు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూక్య రవి నాయక్, అజ్మీర రవీందర్ లకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేముల



**నకిరేకల్, సెప్టెంబర్ 25, (మనం న్యూస్) :** నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా గుడి కల్యాణ మండపంలో నకిరేకల్ పట్టణ మరియు వివిధ గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు , చిట్యాల మండలం కి చెందిన 05 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మండల పిఏసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ చైర్మన్ ఇంచార్జీ మురారిశెట్టి ఉమారాణి, మండల రెవెన్యూ అధికారి, స్థానిక కౌన్సిలర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో ఏ భాగాన్నీ పాకిస్థాన్ అనడానికి వీల్లేదు

### అది ప్రాదేశిక సమగ్రతకే విరుద్ధం: సీజేఐ

### కర్ణాటక జడ్జి వ్యాఖ్యలపై తీవ్ర ఆక్షేపణ

### ఇప్పటికే జడ్జి విచారం వ్యక్తం చేయడంతో సుమోటో విచారణ మూసివేత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** భారతదేశంలోని ఏ భాగాన్నీ పాకిస్థాన్ అని అనకూడదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ డీవై చంద్రచూడ్ స్పష్టం చేశారు. అలా సంబోధించడం దేశ ప్రాదేశిక సమగ్రతకే విరుద్ధమన్నారు. కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.శ్రీశానంద ఓపెన్ కోర్టులో చేసిన వ్యాఖ్యల వీడియో క్లిప్పింగ్స్ ఇటీవల కలకలం రేపాయి. ఒక వీడియోలో ఆయన బెంగళూరులో ముస్లిం ప్రాబల్య ప్రాంతాన్ని 'పాకిస్థాన్' అని వ్యాఖ్యానించారు. రెండో క్లిప్పింగ్లో.. ప్రత్యర్థి న్యాయవాదిని అడిగిన ప్రశ్నకు ఓ మహిళా లాయర్ జవాబు చెప్పినందుకు ఆమెను ఆయన మందలించారు. ఈ క్లిప్పింగులు వైరల్ కావడంతో సుప్రీంకోర్టు ఈ నెల 20న సుమోటో కేసుగా స్వీకరించింది. హైకోర్టు రిజిస్ట్రార్ను నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసుపై చీఫ్ జస్టిస్‌తో పాటు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ హృషీకేశ్ రాయ్తో కూడిన రాజ్యాంగ ధర్మాసనం బుధవారం మళ్లీ విచారించింది. జస్టిస్ వి.శ్రీశానంద వ్యాఖ్యలపై సీజేఐ అభ్యంతరం తెలిపారు. తన వ్యాఖ్యలపై సదరు న్యాయమూర్తి ఇప్పటికే విచారం వ్యక్తంచేయడంతో సుమోటో విచారణను కొనసాగించరాదని ధర్మాసనం నిర్ణయించింది. అయితే సీజేఐ ఈ సందర్భంగా న్యాయమూర్తులకు కీలక సూచనలు చేశారు. 'ఎలక్ట్రానిక్ మీడియా శకంలో న్యాయమూర్తులు సంయమనం పాటించాలి. యథాలాపంగా చేసే వ్యాఖ్యలు కొంత వివక్షాపూరితంగా ఉండేందుకు అవకాశం ఉంది. ప్రత్యేకించి ఫలానా లింగం, వర్గానికి వ్యతిరేకంగా చేశారని అనుకుంటారు. అందుచేత కోర్టులు విచారణ సందర్భంగా వ్యాఖ్యలు చేయకుండా నియంత్రణ పాటించాలి. ఆ వ్యాఖ్యలను స్త్రీద్వేషంతో చేసినవి గానో, సమాజంలోని ఓ వర్గంపై పక్షపాతంతో చేసినట్లుగానో పరిగణించే అవకాశం ఉంది. పితృస్వామ్యం, మహిళలపై వ్యాఖ్యలు చేసేటప్పుడు జాగరూకతతో ఉండాలి. న్యాయనిర్ణయ ప్రక్రియలో నిష్పక్షపాతం, సహేతుకత అవసరం. భారత రాజ్యాంగంలో పొందుపరచిన విలువలే న్యాయమూర్తులకు మార్గదర్శకం కావాలి' అని సూచించారు. ఇలాంటి వివాదాల నేపథ్యంలో కోర్టు కార్యకలాపాల ప్రత్యక్ష ప్రసారాలను నిలిపివేయాలన్న సూచనను సీజేఐ తోసిపుచ్చారు. 'సూర్యకాంతికి జవాబు మరింత వెలుగే. కోర్టుల్లో జరిగేవాటిని తొక్కిపెట్టలేం' అని స్పష్టంచేశారు. తన వ్యాఖ్యల వివాదంలో సుప్రీంకోర్టు జోక్యంతో జస్టిస్ శ్రీశానంద ఓపెన్ కోర్టులోనే విచారం వెలిబుచ్చారు. 21వ తేదీ మధ్యాహ్నం కోర్టు కార్యకలాపాలు ప్రారంభం కాగానే తన ప్రకటన చదివి వినిపించారు. ఉద్దేశపూర్వకంగా తాను ఆ వ్యాఖ్యలు చేయలేదన్నారు.

## ఢిల్లీ సీఎం అతిశీకి జడ్ కేటగిరి భద్రత

### కేంద్రహోంశాఖ ఆదేశాల మేరకు నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 :** ఇటీవల ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీకి ఢిల్లీ పోలీసులు జెడ్ కేటగిరీ భద్రత కల్పించారు. ఆమె కాన్వాయ్‌లో పైలట్‌తో సహా పోలీసు సిబ్బందితో భద్రత కల్పించినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. ప్రోటోకాల్ ప్రకారం.. కేంద్రహోంశాఖ ఆదేశాల మేరకు ఢిల్లీ సీఎం జెడ్ కేటగిరీ సెక్యూరిటీ వర్తిస్తుంది. దీంతో ఆతిశీకి రక్షణగా ఢిల్లీ పోలీసులు 22 మందిని షిఫ్టుల వారీగా మోహరించారు. జెడ్ కేటగిరీ భద్రతలో పీఎస్‌వోలు, ఎస్కార్ట్స్, సాయుధ గార్డులు ఉంటారు. అయితే, ఎప్పటికప్పుడు ముప్పును అంచనా వేసి కేంద్ర హోంమంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు కేంద్ర సంస్థలు ఆమె భద్రతను సమీక్షించే అవకాశం ఉంటుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇదిలావుంటే ఢిల్లీలో అసంఘటిత రంగంలోని కార్మికుల కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 1 నుంచి కొత్త రేట్లు అమలులోకి వస్తాయని సీఎం ఆతిశీ వెల్లడించారు. తాజా నిర్ణయంతో నైపుణ్యం లేని కార్మికులకు కనీస వేతనం రూ.18,066, మధ్యస్తంగా నైపుణ్యం కలిగిన వారికి రూ.19,929, నైపుణ్యం కలిగినవారికి రూ.21,917కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. సామాన్య ప్రజలకు గౌరవప్రదమైన జీవితాన్ని అందించేందుకు అవసరమైన ప్రతి చర్యనూ ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు.

## ఎదురులేని భారత్

మొదటి పేజీతరువాయి...

భారత్ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించిందని పేర్కొన్నారు.

### ప్రపంచ అవసరాలను తీరుద్దాం

'ప్రస్తుత పరిస్థితులు భారత్‌కు అనుకూలంగా ఉన్నాయి. కరోనా మహమ్మారిలాంటి సంక్షోభాలను తట్టుకుని అభివృద్ధి బాటలో భారత్ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం మనం ప్రపంచాభివృద్ధికి చుక్కానిలా మారాం. మనమంతా కలిసి ఒక్క మన అవసరాలనే కాకుండా ప్రపంచ అవసరాలను తీర్చేలా దేశాన్ని తీర్చిదిద్దుదాం. తయారీ, ఆవిష్కరణల కేంద్రంగా మారుద్దాం' అని మోదీ పేర్కొన్నారు.

### ఊహించని రంగాల్లోనూ విజయం

మేక్ ఇన్ ఇండియా ద్వారా ఊహించని రంగాల్లోనూ విజయం సాధించామని ప్రధాని తెలిపారు. గతంలో కేవలం రెండు సెల్ఫోన్ల తయారీ కేంద్రాలుండగా ఇప్పుడవి 200కు చేరుకోవడమే దీనికి పెద్ద ఉదాహరణని వెల్లడించారు. సెల్ఫోన్ల ఎగుమతులు రూ.1,556 కోట్ల నుంచి రూ.1.2 లక్షల కోట్లకు చేరాయని వివరించారు. దేశంలో వాడుతున్న 99శాతం మొబైల్ ఫోన్లు మేడ్ ఇన్ ఇండియావేనని తెలిపారు. స్టీల్, సెమీ కండక్టర్, పునరుత్పాదక ఇంధనం, రక్షణ రంగాల్లో గణనీయ ప్రగతి సాధించామని వెల్లడించారు. ఎగుమతుల్లో 239 శాతం వృద్ధి సాధించామని, దిగుమతులను తగ్గించగలిగామని తెలిపారు.

### ఎన్నో విజయాలు..

'వందే భారత్ రైళ్లు, బ్రహ్మోస్ క్షిపణులు, సెల్ఫోన్ల తయారీ రంగాలు భారత్ సాధించిన విజయాలకు సూచికలు. ఇవన్నీ మేక్ ఇన్ ఇండియాకు గర్వకారణం. ఎలక్ట్రానిక్స్ నుంచి అంతరిక్షం దాకా భారత్ నాణ్యతను ప్రతిబింబిస్తున్నాయి. పేదలు సంపద సృష్టిస్తారని మేక్ ఇన్ ఇండియా నిరూపించింది. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం అనేది గేమ్ ఛేంజర్. అది వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు లక్షల ఉద్యోగాలను సృష్టించింది. మనమంతా కలిసి ఆత్మనిర్భర్ భారత్ను వికసిత్ భారత్ను నిర్మిద్దాం' అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ గెలిస్తే అభివృద్ధికి బ్రేక్!

**చండీగఢ్, సెప్టెంబరు 25:** హరియాణాలో పొరపాటున కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంతర్గత పోరుతో రాష్ట్రం తల్లడిల్లడం ఖాయమని ప్రధాని నరేంద్ర మోదీ హెచ్చరించారు. అంతేకాదు.. హరియాణాలో సుస్థిరత, అభివృద్ధి ఆగిపోతాయని తెలిపారు. కాబట్టి హరియాణా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 'కాంగ్రెస్‌కు ఓటేయడమంటే.. హరియాణా అభివృద్ధి, సుస్థిరతలను విధ్వంసంలోకి నెట్టినట్టే. వారి అంతర్గత పోరు పెట్టుబడులు, ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం చూపుతుంది' అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అస్థిరతకు మారుపేరుగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులు అంతర్గత కుమ్ములాటలతో రోడ్డున పడడం కాంగ్రెస్ పాలనలోనే కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, కన్నీళ్లు వారికి కనిపించవని దుయ్యబట్టారు. దీనికి కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారే పెద్ద ఉదాహరణ అని మోదీ పేర్కొన్నారు. 'కర్ణాటకలో సీఎం, డిప్యూటీ సీఎం అంతర్గత కుమ్ములాటలతో తీరికలేకుండా ఉన్నారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్లలోనూ ఇదే కథ నడుస్తోంది' అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి కూపంలో పూర్తిగా కూరుకుపోయిందని మోదీ నిప్పులు చెరిగారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అక్కడి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భూకుంభకోణంలో చిక్కుకున్నారని, ఈ వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ చేయాల్సిందేనని కోర్టు కూడా తేల్చి చెప్పిందంటే.. కుంభకోణం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని ప్రధాని వ్యాఖ్యానించారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సోనిపట్, గొహానాలలో బీజేపీ అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలకు ప్రధాని హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్ణాటకలో వెలుగు చూసిన మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ముడా) భూ కుంభకోణాన్ని మోదీ ప్రస్తావించారు. ఈ కుంభకోణంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ప్రధాని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందన్నారు. ''కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే ముఖ్యమంత్రి భూ కుంభకోణం ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. హైకోర్టు కూడా ఆయన అప్పీల్ను తిప్పికొట్టింది. అంతేకాదు.. దీనిపై సరైన విచారణ జరగాల్సిన అవసరం కూడా ఉందని తేల్చి చెప్పింది. పదేళ్ల కిందట ఇక్కడ(హరియాణ) కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల భూములను గుంజుకుని దలాల్, దమాద్లకు పంచిపెట్టింది. కాంగ్రెస్ పాలనలో మోసం, అవినీతి చేయని సంస్థలు లేవు'' అని ప్రధాని నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో అణగారిన వర్గాలను కాంగ్రెస్ పార్టీ తప్పుదోవ పట్టిస్తోందని విమర్శించారు. రాజ్యాంగం ద్వారా అంబేడ్కర్ కల్పించిన రిజర్వేషన్ ఫలాలను అందుకునేందుకు కూడా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు కాంగ్రెస్ హయాంలో పోరాటం చేయాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాతే ఎస్సీ, ఎస్టీ,



ఓబీసీల జీవితాలకు హక్కులు లభించాయని మోదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే దళితులు, బీసీల హక్కులను కాలరాచేందుకు ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. 'కాంగ్రెస్‌ను మించిన అవినీతి పార్టీ మరొకటి లేదు. ప్రతి అడుగులోనూ అవినీతి, బంధుప్రీతికి ఆ పార్టీ ఆలవాలం. భారత ప్రభుత్వ వ్యవస్థలో అవినీతిని పెంచి పోషించింది కూడా కాంగ్రెస్ పార్టీనే' అని వ్యాఖ్యానించారు.

### ఇదీ కాంగ్రెస్ లక్షణం

హరియాణాలోని రైతులకు బీజేపీతోనే మేలు జరుగుతోందని ప్రధాని మోదీ తెలిపారు. '24 పంటలకు బీజేపీ ప్రభుత్వం కనీస మద్దతు ధరలు(ఎంఎస్‌పీ) నిర్ణయించింది. కాంగ్రెస్ హయాంలో ఎంఎస్పీ ప్రకారం పంటలు కొనుగోలు చేసేందుకు అసహ్యించుకుంది. ఇదీ.. కాంగ్రెస్ పార్టీ లక్షణం. దీనిని రైతులు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది' అని ప్రధాని అన్నారు. నిరంతరం రైతుల శ్రేయస్సును కోరుకునే పార్టీ బీజేపీనేనని తెలిపారు. హరియాణా 'పతకాల పరిశ్రమ'గా రూపాంతరం చెందిందని హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఒలింపిక్స్లో హరియాణా క్రీడాకారులు రాష్ట్రం గర్వపడేలా పతకాల పంట పండించారని తెలిపారు.

### మా గ్రాఫ్ పెరుగుతోంది!

హరియాణాలో బీజేపీ గ్రాఫ్ పెరుగుతోందని ప్రధాని అన్నారు. ఇదేసమయంలో కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ నానాటికీ దిగజారుతోందని చెప్పారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వం ప్రాధాన్యం ఏమిటో హరియాణా ప్రజలకు తెలుసునని, అందుకే ఇక్కడివారు కేంద్రంలోను, రాష్ట్రంలోనూ ఒకే ప్రభుత్వాన్ని ఎంచుకుంటారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

# రాష్ట్ర హోదాను మేం పునరుద్ధరిస్తాం




**జమ్మూ, సెప్టెంబర్ 25 :** ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత జమ్మూ కశ్మీరుకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించని పక్షంలో పార్లమెంట్‌లో ఇండియా కూటమి తన పూర్తి బలాన్ని ప్రదర్శించడమేగాక ఆందోళన చేపడతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రకటించారు. బుధవారం పార్టీ అభ్యర్థుల తరపున ఒక న్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగిస్తూ 2019లో ఇదివరకటి రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన సమయంలో జమ్మూ కశ్మీరు ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. జమ్మూ కశ్మీరుకు రాష్ట్ర ప్రతిపత్తిని పునరుద్ధరించాలన్న తన డిమాండును ఆయన పునరుద్ఘాటిస్తూ రాష్ట్ర హోదాను లాగేసుకుని ఒక రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారడం భారతదేశ చరిత్రలో ఎన్నడూ సంభవించలేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర హోదాను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించని పక్షంలో పార్లమెంట్ ఉభయ సభలలో తమ ఇండియా కూటమి పూర్తి బలాన్ని ఉపయోగిస్తుందని, అవసరమైతే రోడ్లపైకి వస్తామని ఆయన హామీ ఇచ్చారు. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా బయటి వ్యక్తులకు లబ్ది చేకూర్చేందుకే జమ్మూ కశ్మీరు నుంచి రాష్ట్ర హోదాను లాగివేశారని ఆయన ఆరోపించారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఉన్నంత వరకు బయటి వ్యక్తులు లబ్ది పొందుతారని, స్థానికులను పక్కనపెడతారని రాహుల్ వ్యాఖ్యానించారు. జమ్మూ కశ్మీరును స్థానికులకు బదులుగా బయటి వ్యక్తులు నడిపించాలన్నది కేంద్రంలోని బీజేపీ ఆలోచనగా ఆయన అభివర్ణించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ మీ హక్కు.. మీ భవిష్యతు.. అది లేకుండా జమ్మూ కశ్మీరు అభివృద్ధి సాధించలేదు అని రాహుల్ తెలిపారు. దేశంలోని మిగిలిన ప్రాంతాలలో చిన్న, మధ్యతరహా వ్యాపారాలపై ఒక క్రమపద్ధతిలో దాడి జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం అంబానీ, అదానీల కోసం పనిచేస్తోందని, వారికి మార్గాన్ని సుగమం చేసేందుకు జిఎస్‌టి, పెద్ద నోట్ల రద్దును ఆయుధాలుగా కేంద్రం ఉపయోగించిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాన్ని మేక్ ఇన్ అదానీ కార్యక్రమంగా ఆయన అభివర్ణించారు. ఈ విధానం కింద అన్ని కాంట్రాక్టులను అదానీ కంపెనీకి కట్టబెడుతున్నారని రాహుల్ ఆరోపించారు. జమ్మూ కశీరుకు కేంద్ర స్థానమైన జమ్మూ వెన్నెముకను బీజేపీ ప్రభుత్వం, లెఫ్టినెంట్ గవర్నర్ విరగ్గొడుతున్నారని ఆయన ఆరోపించారు.

# అక్టోబర్ 9న సింగరేణి కార్మికులకు లాభాల బోనస్ చెల్లింపు

- ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్సు
- ఒక్కొక్కరికి రూ.25 వేలు
- కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లింపుపై తక్షణమే విధివిధానాలు ఖరారు
- అధికారులను ఆదేశించిన సంస్థ సీఎండీ ఎన్. బలరాం

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబరు 24 (మనం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇటీవల ప్రకటించిన 33 శాతం లాభాల వాటా బోనస్ ను వచ్చే నెల 9వ తేదీన చెల్లించేందుకు యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.. అమెరికా నుంచి వీసీ ద్వారా సంస్థ సీఎండీ ఎన్.బలరాం సంస్థ డైరెక్టర్లు, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలతో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రివర్గ సభ్యులు, సింగరేణి సంస్థ 2023– 24 ఆర్థిక సంవత్సరంలో సాధించిన నికర లాభాలలో 33 శాతాన్ని అనగా 796 కోట్ల రూపాయలను లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. సింగరేణి చరిత్ర లో ఇది అత్యధికం కావడం విశేషం.సంస్థలో పనిచేస్తున్న సుమారు 42 వేల మంది అధికారులు, కార్మికులకు ఈ లాభాల వాటాను పంపిణీ చేయనున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో తాము పనిచేసిన పని దినాల సంఖ్య ను పరిగణనలోకి తీసుకొని లాభాల వాటా బోనస్ చెల్లిస్తారు. సగటున ఒక్కొక్కరు సుమారు లక్షా తొంభై వేల రూపాయల చొప్పున లాభాల వాటా బోనస్ ను పొందే అవకాశం ఉంది.

### తొలిసారిగా కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా...

సింగరేణి లో పని చేస్తున్న దాదాపు 25 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగులకు లాభాల వాటా బోనస్ చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా విధి విధానాలను రూపొందించాలని సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆదేశించారు. ముఖ్యంగా ఆర్థిక సంవత్సరంలో వివిధ కాంట్రాక్టర్ల




వద్ద పనిచేసిన వారి వివరాలు, వారి సమాచారాన్ని పూర్తిగా సేకరించాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పండుగకు ముందే వారికి కూడా బోనస్ చెల్లింపు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు.

### ఈ నెల జీతంతో పండుగ అడ్వాన్సు ఒక్కొక్కరికి రూ.25 వేలు

లాభాల వాటా బోనస్ తో పాటు సింగరేణి సంస్థ ఎప్పటి లాగానే ఈ ఏడాది కూడా దసరా పండుగ అడ్వాన్స్ ను సింగరేణి ఉద్యోగులకు చెల్లించాలని సీఎండీ ఆదేశించారు. ఒక్కొక్కరికి 25 వేల రూపాయల పండుగ అడ్వాన్స్ ను చెల్లించనున్నారు. దీని కోసం సంస్థ 95 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. సెప్టెంబరు నెల జీతాలతోపాటే ఈ పండుగ అడ్వాన్స్ సొమ్మును కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలన్నారు.

### లాభాల వాటా బోనస్ చెల్లింపుకు రంగం సిద్ధం.....

లాభాల వాటా బోనస్, పండుగ అడ్వాన్సులు కలిపి దాదాపు 900 కోట్ల రూపాయలను సింగరేణి ఉద్యోగులకు చెల్లించనున్న నేపథ్యంలో సింగరేణి సిబ్బంది వ్యవహారాలు, ఆర్థిక విభాగాలు తగు ఏర్పాట్లు చేయాలని సీఎండీ ఆదేశాలు జారీ చేశారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో దేవరకొండ అమ్మాయి గూండా సంతోషి బృందం

**నల్లగొండ, సెప్టెంబర్ 24 (మన న్యూస్):** క్రొచ్చెట్స్ తయారీలో గూండా సంతోషి గిన్నిస్‌బుక్‌లో చోటు దక్కింది. విశాఖపట్నంకు చెందిన మహిళా మనోవికాస్ క్రాఫ్ట్స్ అండ్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో ఏటా నిర్వహించే క్రొచెట్స్ తయారీలో ఈ అవకాశం లభించింది. గూండా సంతోషి దేవరకొండ పట్టణానికి చెందిన వీరమల్ల కృష్ణయ్య కుమార్తె. గత ఏడాది నవంబర్ నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకూ మొత్తం 450 మంది చిన్నారులు, యువతులు, మహిళలు, వృద్ధులతో కలిపి అతి తక్కువ సమయంలో 58,112 క్రోచెట్ స్క్వేర్స్‌ను గుండా రూప బృందం తయారు చేశారు. విశాఖపట్నం వెంకోజీపాలెం చందన మోహన్‌రావు ఫంక్షన్‌హాల్లో వీటిని ప్రదర్శించారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లండన్ ప్రతినిధి స్వప్నిల్ డంగారికర్ పరిశీలించి లార్జెస్ట్ డిస్ప్లే ఆఫ్ క్రోంచెట్ స్క్వేర్స్ గా గిన్నిస్ రికార్డును ధ్రువీకరించారు. ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డులో దేవరకొండ అమ్మాయి గూండా సంతోషి దక్కడం ఎంతో గౌరవప్రదమని దేవరకొండ కే మన్నె తెచ్చిన మహిళగా పలువురు ప్రముఖులు కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

## గుజరాత్‌లో రైలు ప్రమాదానికి కుట్ర

### పట్టా భాగాన్ని ఢీకొట్టి ఆగిపోయిన ప్యాసింజర్ రైలు

**గాంధీనగర్, సెప్టెంబర్ 25 :** ఇటీవలి కాలంలో రైళ్లను పట్టాలు తప్పించేందుకు కుట్రలు జరుగుతున్న సంఘటనలు ఎదురవుతున్నాయి. తాజాగా గుజరాత్ లోని బొటాడ్ జిల్లా కుండ్లీ గ్రామానికి సమీపంలో బుధవారం తెల్లవారు జామున ట్రాక్‌పై పడి ఉన్న రైలు పట్టా భాగాన్ని ప్యాసింజర్ రైలు ఢీకొని అక్కడే నిలిచిపోయింది. ఓఖా భావ్‌నగర్ ప్యాసింజర్ రైలు రాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధి మీదుగా వెళ్తూ నాలుగు అడుగుల పొడవున్న పాత రైలు పట్టా భాగాన్ని ఢీకొట్టి ఆగిపోయిందని బొటాడ్ ఎస్పి కిషోర్ బలోలియా చెప్పారు. దాంతో కొన్ని గంటల పాటు రైలును ఆపవలసి వచ్చిందన్నారు. ఈ సంఘటన గురించి బుధవారం ఉదయం 7.30 గంటలకు తెలియగానే ఆ ప్రదేశానికి పోలీస్ అధికారులు వెళ్లి దర్యాప్తు చేపట్టారు. కుండ్లీ రైల్వే స్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో ఈ సంఘటన జరిగింది. రైలును పట్టాల నుంచి తప్పించే ఇదో విద్రోహచర్యగా భావిస్తున్నారు. అధికారులు , పోలీసులు పరిస్థితిని చక్కదిద్ది తిరిగి రైళ్లు యధావిధిగా తిరిగేలా చర్యలు తీసుకున్నారు. ట్రాక్ టాంపరింగ్ చేశారన్న నేరంపై సూరత్ జిల్లాలో ముగ్గురు రైల్వే ఉద్యోగులను అరెస్ట్ చేసిన తరువాత ఈ సంఘటన జరగడం గమనార్హం.

## వయనాడ్‌లో ప్రియాంక ఘనవిజయం ఖాయం

### కాంగ్రెస్ కార్యదర్శి కెసి వేణుగోపాల్ ధీమా

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25 :** రాహుల్ గాంధీ ఖాళీ చేసిన వయనాడ్ లోక్‌సభ స్థానంలో ప్రియాంక గాంధీ అఖండ విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ బుధవారం ధీమా వ్యక్తం చేసింది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ బుధవారం నాడిక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వయనాడ్‌లో విజయంపై తమ పార్టీ సంపూర్ణ నమ్మకంతో ఉందని తెలిపారు. ఎన్నికల కోసం పార్టీ నాయకత్వం, కార్యకర్తలు సన్నాహాలు ప్రారంభించారని, అయితే ఇంతలో వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన దుర్ఘటన చోటుచేసుకుందని ఆయన చెప్పారు. ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే కాంగ్రెస్ పార్టీ, యుడిఎఫ్ చురుకుగా వివిధ కార్యక్రమాలు చేపడతాయని ఆయన చెప్పారు. చట్ట ప్రకారం ఆరు నెలల్లో ఉప ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఏడాది నవంబర్‌తో గడువు ముగియనున్నది. ఎప్పుడు ఎన్నికలను ప్రకటించినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వేణుగోపాల్ ప్రకటించారు. ఈ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తూనే మిగిలిన రాష్ట్రాల్లో కూడా ప్రియాంక గాంధీ ప్రచారం నిర్వహించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. రెండు లోక్‌సభ స్థానాలలో గెలుపొందిన రాహుల్ గాంధీ ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయబరేలి స్థానాన్ని ఉంచుకుని వయనాడ్‌కు రాజీనామా చేస్తారని, ఖాళీ అయ్యే వయనాడ్ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జూన్‌లో ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత గెలిచిన రెండు స్థానాలలో ఒక స్థానాన్ని వదులుకుంటున్నట్లు రాహుల్ ప్రకటించాల్సి ఉంది.

## గ్రామపంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు



**గుండాల,సెప్టెంబర్ 25(మనం న్యూస్) :** స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం రోజున ఎంపీడీవో దేవిక ఎంపీ ఓ ధనుంజయ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరం ద్వారా గ్రామపంచాయతీ సిబ్బందికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హైమావతి పంచాయతీ కార్యదర్శి విజయ సైదులు సరిత, బాల లక్ష్మి ,ఎండి నూర్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మనం



# ఛాంపియన్లతో మోదీ భేటీ



- ప్రధాని సమక్షంలో గేమ్ ఆడిన అర్జున్, ప్రజ్ఞానంద
- చెస్ ఒలింపియాడ్ విజేతలకు ప్రశంసలు



చెస్ ఒలింపియాడ్‌లో స్వర్ణ పతకాలు నెగ్గి చరిత్ర సృష్టించిన భారత పురుషులు, మహిళల జట్ల సభ్యులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. హంగేరీలో జరిగిన ఒలింపియాడ్‌లో విజేతలుగా నిలిచి స్వదేశం చేరుకున్న చెస్ క్రీడాకారులు.. బుధవారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలుసుకున్నారు. జట్టు సభ్యులందరితో చాలాసేపు ముచ్చటించిన మోదీ.. ఒక్కొక్కరిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిష్ఠాత్మక టోర్నీలో స్వర్ణ పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేసినందుకు చాలా సంతోషంగా ఉందని మోదీ అన్నారు. అనంతరం ప్రధాని సమక్షంలో యువ ఆటగాళ్లు అర్జున్ ఇరిగేసి, ప్రజ్ఞానంద కాసేపు చెస్ ఆడారు. ఈ సందర్భంగా గేమ్‌లో ఆటగాళ్లు వేసిన ఎత్తులను చూసి మోదీ అచ్చెరువొందారు. ఆ తర్వాత క్రీడాకారులంతా కలిసి మోదీకి చెస్ బోర్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పురుషులు, మహిళల జట్ల సభ్యులు అర్జున్, ప్రజ్ఞానంద, గుకేష్, విదిత్ గుజరాతీ, ద్రోణవల్లి హారిక, వైశాలి, దివ్యా దేశ్‌ముఖ్, వంతికా అగర్వాల్, తానియా సచ్‌దేవ్ పాల్గొనగా..విజేత జట్టులోని సభ్యుడైన సీనియర్ ఆటగాడు పెంటేల హరికృష్ణ గైర్హాజరయ్యాడు.

### విజేతలకు రూ. 3.2 కోట్ల నజరానా

చెస్ ఒలింపియాడ్‌లో విజేతలుగా నిలిచిన పురుషులు, మహిళల జట్లకు అఖిల భారత చెస్ సమాఖ్య (ఏఐసీఎఫ్) నజరానా ప్రకటించింది. బుధవారం ఇక్కడ జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులందరినీ ఏఐసీఎఫ్ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా జట్లకు మొత్తం రూ. 3.2 కోట్ల రివార్డును ఏఐసీఎఫ్ అధ్యక్షుడు నితిన్ నారంగ్ ప్రకటించారు. విజేత జట్టులోని ప్రతి ప్లేయర్‌కు రూ. 25 లక్షల చొప్పున ఇవ్వనున్నట్టు తెలిపారు. పురుషులు, మహిళల జట్ల కెప్టెన్లు అభిజిత్ కుంతే, శ్రీనాథ్ నారాయణన్లకు రూ. 15 లక్షల చొప్పున.. చెస్ ఒలింపియాడ్లో భారత బృందానికి చీఫ్‌గా వ్యవహరించిన గ్రాండ్‌మాస్టర్ దివ్యేందు బారువాకు రూ. 10 లక్షలు ప్రకటించారు. సహాయక కోచ్లు రూ. 7.5 లక్షల చొప్పున అందుకోనున్నారు.

## అందరూ అడుగుతున్నారనే..

- ట్రోలర్స్‌కు మను భాకర్ స్ట్రాంగ్ కౌంటర్



ఇటీవలే ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో భాగంగా షూటింగ్‌లో రెండు కాంస్య పతకాలు సాధించిన యువ షూటర్ మను భాకర్ సోషల్ మీడియాలో తనపై వస్తున్న ట్రోలింగ్‌కు ఘాటుగా స్పందించింది. స్వతంత్ర భారత చరిత్రలో ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించిన మను.. ఏదైనా కార్యక్రమాలకు వెళ్లినప్పుడు తనకు వచ్చిన రెండు పతకాలను చూపించడంపై సోషల్ మీడియాలో పలువురు దీనిని తప్పుబడు తున్నారు. దీనిపై మను ఓ జాతీయ చానెల్‌తో మాట్లాడుతూ.. 'నేను తీసుకెళ్తా! ఎందుకు తీసుకెళ్లకూడదు? ఆ పతకాలను చూడాలని అందరికీ ఆసక్తిగా ఉంటుంది. నన్ను కార్యక్ర మాలకు ఆహ్వానించే నిర్వాహకులు సైతం వాటిని తీసుకురావాలని అడుగుతున్నారు. నేను వాటిని తీసుకెళ్లిన పుడు అక్కడ వాళ్లు ఫొటోలు తీసుకుని తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు' అని తెలిపింది. ఇదే విషయమై ఆమె ఎక్స్లో స్పందిస్తూ.. 'నేను సాధించిన ఈ పతకాలు దేశానికి చెందినవి. వీటిని ధరిస్తున్నందుకు నేను గర్విస్తున్నా' అని రాసుకొచ్చింది.

## మౌంట్ గోరిచెన్‌పై యశ్వంత్

- సత్తా చాటిన మానుకోట యువకుడు

తెలంగాణ యువ పర్వతారోహకుడు భూక్యా యశ్వంత్ మరోమారు సత్తా చాటాడు. కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలమని చేతల్లో చూపెడుతూ మరోమారు పర్వతంపై మువ్వన్నెల పతాకాన్ని రెపరెపలాడించాడు. తాజాగా అరుణాచల్ ప్రదేశ్లోని ప్రతిష్ఠాత్మక మౌంట్ గోరిచెన్ శిఖరాన్ని మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూక్యాతండాకు చెందిన యశ్వంత్ అధిరోహించాడు. ఇప్పటికే యువ పర్వతారోహకుడిగా గుర్తింపు సాధించిన యశ్వంత్.. గోరిచెన్ శిఖరాన్ని అధిరోహించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సాధించాడు. ఈ పర్వతారోహణను ఈనెల 4న ప్రారంభించి 19 తేదీ వరకు పూర్తి చేసాడు. గతంలో ఈ కుర్రాడు.. దక్షిణాఫ్రికాలోని మౌంట్ కిలిమంజారో, యూరప్కు చెందిన మౌంట్ ఎల్బస్ తదితర పర్వతాలు ఎక్కాడు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా యశ్వంత్ ధీమా వ్యక్తం చేశాడు. ఇదిలా ఉంటే బుధవారం అసోం రాజ్భవన్లో గవర్నర్ లక్ష్మణప్రసాద్ ఆచార్యను యశ్వంత్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించాడు. భవిష్యత్లోనూ ఇలానే మరిన్ని పర్వతాలు అధిరోహించాలని గవర్నర్ ఆకాంక్షించినట్లు తెలిపాడు.

## చెన్నై సూపర్ కింగ్స్‌లోకి అశ్విన్, మహమ్మద్ షమీ..!




2025 మెగా వేలం నేపథ్యంలో ఫ్రాంచైజీలు తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ రూల్స్ను బీసీసీఐ ఇంకా అధికారి కంగా ప్రకటించలేదు. బుధవారం బెంగళూరు వేదికగా బీసీసీఐ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. మొత్తం ఐదుగురు ఆటగాళ్ల రిటెన్షన్కు అనుమతివ్వాలని, రైట్ టు మ్యాచ్ కార్డ్స్ (ఆర్టీఎమ్) అవసరం లేదని బీసీసీఐ నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు అయితే ఐపీఎల్ 2025 రిటెన్షన్ పాలసీపై అధికారిక ప్రకటన రాలేదు. మరోవైపు ఫ్రాంచైజీలు మాత్రం మెగా వేలంలో అనుసరిం చాల్సిన వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఇప్పటికే రిటైన్ చేసుకునే ఆటగాళ్లను జాబితాను సిద్ధం చేసుకున్న ఐపీఎల్ టీమ్స్.. వేలంలో టార్గెట్ చేయాల్సి ఆటగాళ్ల జాబితాను తయారు చేస్తున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ సైతం వేలంలో కొనుగోలు చేయాల్సిన ఆటగాళ్ల జాబితాను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ జట్టు రవిచంద్రన్ అశ్విన్తో పాటు మహమ్మద్ షమీలపై కన్నేసినట్లు సమాచారం. 2015 వరకు చెన్నై సూపర్ కింగ్సుకు ప్రాతినిథ్యం వహించిన అశ్విన్ను మళ్లీ జట్టులోకి తీసుకురావాలనుకుంటోంది. చెన్నై చెపాక్ మైదానంలో అతనికి మెరుగైన రికార్డ్ ఉండటంతో పాటు బ్యాటింగ్ కూడా మెరుగవ్వడంతో అశ్విన్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అశ్విన్ రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఉన్నాడు. అతన్ని ఆ జట్టు వేలంలోకి వదిలేస్తే కొనుగోలు చేయాలని సీఎస్కే భావిస్తోంది. తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో కూడా అశ్విన్ అసాధారణ ప్రదర్శన కనబర్చాడు. బౌలర్‌గా టాపార్డర్ బ్యాటర్‌గా తన జట్టు ఛాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. అశ్విన్ను తీసుకునే విషయంపై సీఎస్కే సీఈవోకాశీ విశ్వనాథ్ స్పందించాడు. అతను చేరితో చెన్నై జట్టు మరింత బలోపేతం అవుతుందని చెప్పాడు.'అశ్విన్ టీమిండియాతో పాటు తమిళనాడుకు చెందిన గొప్ప క్రికెటర్. అతను జట్టులో చేరితో జట్టు బలోపేతం అవుతోంది. మా అకాడమీకి పెద్ద బూస్ట్ లభిస్తోంది. 'అని చెప్పుకొచ్చాడు. సీఎస్కే తరపున 97 మ్యాచ్‌లు ఆడిన అశ్విన్.. 90 వికెట్లు తీసాడు. అశ్విన్‌తో పాటు మహమ్మద్ షమీపై కూడా సీఎస్కే కన్నేసినట్లు తెలుస్తోంది. 2019లో అతని కోసం సీఎస్కే ప్రయత్నించగా.. పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ సారైనా అతన్ని దక్కించుకోవాలని ప్రణాళికలు రచిస్తోంది. ప్రస్తుతం షమీ.. గుజరాత్ టైటాన్స్‌లో ఉన్నాడు.

# పూజా ముగించింది




గతేడాది 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్' సినిమాతోనే సరిపెట్టుకున్న అందాల తార పూజా హెగ్డే.. ఈ ఏడాది సినిమాల ఎంపికలో జోరు ప్రదర్శిస్తుంది. తమిళ అగ్రకథానాయకుడు సూర్య నటిస్తున్న చిత్రం 'సూర్య44'(వర్కింగ్ టైటిల్). కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తున్నారు. పూజా హెగ్డే కథానాయికగా నటిస్తుంది. లవ్ అండ్ వార్ నేపథ్యంలో పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దుతున్నారు. తాజాగా ఈ చిత్రంలో పూజా తన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తి చేసినట్లు సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. ఇందులో సూర్య.. గ్యాంగ్‌స్టర్‌గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. జోజూ జార్జ్, జయరామ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుంది. ప్రస్తుతం పూజ జాబితాలో 'దేవా', 'కాంచన' లాంటి చిత్రాలున్నాయి.

# కేరళలో నవ్వుల హంగామా




శర్వానంద్ హీరోగా 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై రామ బ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. ఆద్యంతం హాస్యప్రధానంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. కేరళలో పదిరోజుల పాటు జరిగిన షెడ్యూల్లో కీలక సన్నివేశాల తెరకెక్కించారు. 'నాయకానాయికలు శర్వానంద్, సాక్షి వైద్యలపై ఓ పాటను చిత్రీకరించాం. అలాగే ఓ ఫైట్ సీక్వెన్స్‌ను కూడా తెరకెక్కించాం. ప్రేక్షకులకు వినోదాన్ని పంచడమే లక్ష్యంగా ఈ సినిమాను రూపొం దిస్తున్నాం. ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్‌లుక్‌ను త్వరలో విడుదల చేస్తాం' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి కథ: భాను భోగవరపు, నిర్మాతలు: అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రామ్ అబ్బరాజు.

# ఏఐ మాయలో అనన్య



''నేను నా బాయ్‌ఫ్రెండ్‌ను నా జీవితం నుంచి తీసేయాలను కుంటున్నాను. ఆ పనిని నువ్వు చేయగలవా'' అని ఏఐతో సంభాషిస్తుంది అనన్య పాండే. మరి ఈ కృతిమ మేధ మాయలో పడి తను ఎలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొందో తెలియాలంటే 'కంట్రోల్' సినిమా చూడాల్సిందే. అనన్య ప్రధాన పాత్రలో విక్రమాదిత్య మోత్వానే తెరకెక్కిస్తున్న చిత్రమిది. విహాన్ సమత్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఐ, సోషల్ మీడియా తదితర అంశాలతో సైబర్ థ్రిల్లర్‌గా దీన్ని తీర్చిదిద్దారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది చిత్రబృందం. ''మీ జీవితం మీ కంట్రోల్లో ఉందో లేదో తెలుసుకోండి'' అనే వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో అవస్థి పాత్రలో కనిపించనుంది అనన్య. మన జీవితాలు ఈ డిజిటల్ ప్రపంచం నియంత్రణలో ఉన్నాయా..? లేదా మనమే వాటిని నియంత్రిస్తున్నామా..? అనే ప్రశ్నను లేవనెత్తేలా ఆసక్తికరంగా సాగుతుంది ఈ ట్రైలర్. ఇందులో ఏఐతో పరిచయం పెంచుకున్న అవస్థికి ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయనేది చూపించనున్నారు. నిఖిల్ ద్వివేది నిర్మిస్తున్న ఈ చిత్రం వచ్చే నెల 4న విడుదల కానుంది.

# మరపురాని మధుర ఘట్టం



సినీ తారలు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల గత నెలలో నిశ్చితార్థం జరుపుకున్న విషయం తెలిసిందే. ఇరు కుటుంబాలకు చెందిన సన్నిహితులు, శ్రేయోభిలాషుల సమక్షంలో హైదరాబాద్‌లోని నాగార్జున నివాసంలో నిరాడంబరంగా వీరిద్దరి ఎంగేజ్‌మెంట్ జరిగింది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన నిశ్చితార్థ వేడుక గురించి శోభితా ధూళిపాళ్ల ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా ఆ వేడుకను ఘనంగా నిర్వహించామని తెలిపింది. ఆమె మాట్లాడుతూ 'ప్రతి ఒక్కరికి నిశ్చితార్థ వేడుకు చాలా ప్రత్యేకమైనది. జీవితంలోని విలువైన క్షణాలవి. మన తెలుగు సంప్రదాయాలు ప్రతిబింబించేలా వేడుక చేసుకోవాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. నా కుటుంబం తెలుగు సంస్కృతికి ఎంతో విలువనిస్తుంది. వారి కోరిక మేరకు నా శ్రేయోభిలాషుల సమక్షంలో ఎంతో సంప్రదాయబద్ధంగా వేడుక జరగడం సంతోషాన్నిచ్చింది. ఇక ఎంగేజ్మెంట్ గురించి ముందస్తుగా ఎలాంటి ప్రణాళికలు వేసుకో లేదు. జీవితంలోని మధుర క్షణాలను ఆస్వాదించాలనే ఆలోచనలతో నా మనసు నిండి పోయింది. కొద్ది మందిని మాత్రమే ఆహ్వానించినా నా దృష్టిలో ఆ వేడుక ఘనంగా జరిగిందనుకుంటున్నా' అని చెప్పుకొచ్చింది. గత రెండేళ్లుగా ప్రేమలో ఉన్న చై–శోభితా ధూళిపాళ్ల త్వరలో పెళ్లిపీటలెక్కేందుకు సిద్ధమవుతున్నారు.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A, Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, **EDITOR: VUPPARI RAMESH KUMAR**. **RNI Reg No.TELTEL/2016/72952**.